సాక్షి 24|7

తూర్పుగోదావరి మంగళవారం 29-8-2017



మహిళలే... మహారాణులు

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోమహిళా ఓటర్లదే పై చేయి. గెలుపు నిర్ణేతలుగా వీరు మారడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తరుణుల కరుణ కోసం ఎదురుచూస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలో మహిళా ఓట్లు పురుషుల ఓట్ల కన్నా అధికంగా ఉండడమే ప్రధాన కారణం. - కాకినాడ రూరల్

- కాకినాడ కార్పొరేషన్లో గెలుపు నిర్ణేతలు వీరే
- పడతులు ఎటువైపుంటే వారికే పట్టం
- 36 డివిజన్లలో స్త్రీ ఓటర్లదే పైచేయి
- కార్పొరేషన్‌లో పురుషుల కన్నా స్త్రీల ఓట్లు 3,371 అధికం

నేడే కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్




- విధినిర్వహణలో 3065 మంది సిబ్బంది
- 48 డివిజన్లలో 241 మంది పోటీ
- ఉదయం 7 గంటల నుంచి పోలింగ్
- 196 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

ఏడేళ్ల తరువాత జరగబోతున్న కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు మంగళవారం నిర్వహించే పోలింగ్‌కు అధికార యంత్రాంగం సర్వసన్నద్ధమైంది. 48 డివిజన్లకు ఎన్నికలు జరగనున్నాయి. 2 లక్షల 29 వేల 373 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.

- వివరాలు మెయిన్లో...

ఉద్యమానికి స్వల్ప విరామం

- రేపు కాపు జేఏసీ సమావేశం
- తదుపరి ఉద్యమ కార్యాచరణపై నిర్ణయం
- కిర్లంపూడిలో భారీగా బలగాలు, బందోబస్తు



పాదయాత్రతో కాపుల పవర్‌ను తెలియజేసిన ముద్రగడ పద్మనాభం ఉద్యమాన్ని ముందుకు నడిపించేందుకు మరోసారి 13 జిల్లాల కాపు జేఏసీ నాయకులతో బుధవారం కిర్లంపూడిలో సమావేశం కానున్నారు. జేఏసీ నాయకుల అభిప్రాయాలకు అనుగుణంగా అదే రోజున ఉద్యమ కార్యాచరణను ముద్రగడ మీడియా ముఖంగా వెల్లడించనున్నారు. ఈలోగా ఉద్యమానికి సోమ, మంగళవారాలు స్వల్ప విరామం ప్రకటించారు.

- వివరాలు మెయిన్లో...

- ‘అన్న’ అరాచకాలు దెబ్బతీస్తాయా?
- అన్నింటా తానై దోపిడీ
- ఆదిలోనే అడ్డుకట్ట వేయడంలో విఫలం
- టీడీపీ, బీజేపీ అభ్యర్థుల్లో ఆందోళన

తమ్ముళ్లలో అన్న భయం



సాక్షి, కాకినాడ :

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థులకు ఆది నుంచీ అన‘కొండ’ ‘అన్న’ భయం వెంటాడుతోంది. గత మూడున్నరేళ్లుగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజా ప్రతినిధి అన్న చేసిన దందాలు, సెటిల్‌మెంట్లు తమ విజయావకాశాలపై ప్రభావం చూపిస్తాయన్న ఆందోళనలో అభ్యర్థులున్నారు. వీరితోపాటు ఎన్నికలను పర్యవేక్షిస్తున్న మంత్రులు, ఇన్‌చార్జ్‌లు కూడా ఇదే ఆలోచనలో ఉన్నారు. టీడీపీ అభ్యర్థులు, నాయకులతోపాటు టీడీపీతో పొత్తు పెట్టుకుని పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థుల్లోనూ తీవ్ర ఆందోళన

- మిగతా 2లో▸



‘చౌక’బారు దోపిడీ

- రేషన్ షాపుల నుంచి నెలవారీ మామూళ్ళు
- తొలుత దాడులు... ఆపై మధ్యవర్తిత్వం
- కాకినాడలో ‘పచ్చ’ నేతల బరితెగింపు
- దారికి రాకుంటే కక్ష సాధింపు

సాక్షి ప్రతినిధి, కాకినాడ :

మూడేళ్ల టీడీపీ పాలనలో సాధించిన ప్రగతి ఏదైనా ఉందంటే అదొక్క అవినీతే. ఇచ్చుకో...పుచ్చుకో విధానం భాగా అమల్లోకి వచ్చింది. చెప్పినట్టు చేస్తే సరి...లేదంటే కక్ష సాధింపు చర్యలే. వీరి బాధితులు కాకినాడ నగరంలోనే లెక్కలేనంత ఉన్నారు. అవినీతికి కాదేదీ అనర్హమన్న చందాన పచ్చనేతలు చివరకు రేషన్ దుకాణాలను కూడా వదిలిపెట్టడం లేదు. నెలవారీ మామూళ్లతో చౌక డిపో డీలర్లను

- మిగతా 2లో▸

భయపెట్టి గెలిచి సంబరాలా...?

నంద్యాల ఓటమిపై జెడ్పీ ప్రతిపక్ష నేత


సాకా ప్రసన్నకుమార్

కాకినాడ : ఓటర్లను భయపెట్టి కోట్లాది రూపాయలు అవినీతి సొమ్ము వెదజల్లి సాధించిన నంద్యాల విజయంపై టీడీపీ నేతలు సంబరాలు చేసుకోవడం ఆశ్చర్యంగా ఉందని జెడ్పీ ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్ ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీకి ఓటు వేయకపోతే రానున్న ఏడాదిన్నరకాలంలో ఎలాంటి అభివృద్ధి ఆశించవద్దంటూ స్వయంగా ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు ప్రజలను బెదిరించారన్నారు. కోట్లాది రూపాయలను ఖర్చు చేసి ఎన్నికల్లో గెలుపొందారన్నారు. ప్రజలు కూడా భయపడి ఓట్లు వేశారని, టీడీపికి వేయకపోతే ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయని, రానున్న ఏడాదిన్నర అభివృద్ధి జరగదని భయపడ్డారన్నారు. ఈ తరహాలో ఎప్పుడూ ఎన్నికలు జరగలేదన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ప్రసన్నకుమార్ కోరారు. మరో ఏడాదిన్నర మాత్రమే ప్రస్తుత ప్రభుత్వం మనుగడ సాధిస్తుందన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఇక్కడ వైఎస్సార్‌సీపీని గెలిపించడం వల్ల అధికార పార్టీ పెత్తనం ఉండదని, స్థానిక సంస్థల ఆదాయంతోను, కేంద్రం నిధులతోను ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.

తమ్ముళ్లలో 'అన్న' భయం

▶ మొదటి పేజీ తరువాయి

నెలకొంది. ప్రజాప్రతినిధి తన అన్నతో నగరంలో లెక్కలేనన్ని సెటిల్‌మెంట్లు, దందాలు, కబ్జాలకు పాల్పడ్డారని నగర ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. గుట్కా, మద్యం మాఫియాకు డాన్‌గా వ్యవహరిస్తుండడంతోపాటు నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే ఆస్తి, భూ తగాదాలను రాజీ పేరుతో 'అన్న' పరిష్కరిస్తూ ఇరు వైపులా దండుకునేవాడని ఆ పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. ఆయా స్టేషన్లలో నమోదయ్యే ఇలాంటి కేసులను పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా ఒక బృందం పని చేస్తోంది. ఫిర్యాదు స్వభావం, ఆస్తి విలువ, వ్యక్తుల పూర్వాపరాలు ఈ బృందం సేకరించి 'అన్న'కు అందజేస్తుంది.

సృష్టించేది.. పరిష్కరించేదీ ఒక్కరే...

ప్రజాప్రతినిధి అన్న ఒకే ఆస్తికి పలు రకాల నికిలీ దస్తావేజులు సృష్టించి డబుల్, త్రిబుల్ రిజిస్ట్రేషన్ చేయించి సమస్య సృష్టించి తిరిగి తానే పరిష్కరిస్తూ సెటిల్‌మెంట్లను కాకినాడ నగరంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నారని చర్చ జరుగుతోంది. దీనికి కూడా ప్రత్యేకంగా ఓ బృందం ఎల్లప్పుడూ పని చేస్తోంది. నగరంలో ఇళ్లు, స్థలం ఉండి యజమానులు విదేశాలు, లేదా ఇతర ప్రాంతాల్లో ఉద్యోగరీత్యా ఉంటే ఆ ఆస్తి చిక్కుల్లో ఇరుక్కున్నేట్లే. 'అన్న' బృందం ఇలాంటి ఇళ్లు, స్థలాలను, వాటి యజమానులు, వారి పూర్వాపరాల వివరాలు సేకరిస్తారు. మధ్యతరగతి, ఉద్యోగ, రాజకీయ నేపథ్యం లేని వారి ఆస్తికి 'అన్న' బృందంలోని వారితోనే నకిలీ పత్రాలతో డబుల్ రిజిస్ట్రేషన్ చేయిస్తారు.

అద్దెకున్న వారితోనే సమాచారం అందజేత...

ఇంటికి దొంగ రిజిస్ట్రేషన్ చేయించిన తర్వాత ఆ ఇల్లు తాము కొన్నామంటూ ఖాళీ చేయాలని 'అన్న' తరపున వ్యక్తులు ఆ ఇంట్లో అద్దెకుంటున్న వారికి తాఫీగా చెబుతారు. దీంతో వారు ఇప్పటి వరకు తాము అద్దె చెల్లిస్తున్న వారికి ఓ మాట చెప్పి ఖాళీ చేసేందుకు అద్దెకుంటున్న వారు ఇతర ప్రాంతంలో ఉంటున్న వారికి ఫోన్ చేసి విషయం చెబుతారు. తాము తమ ఇంటిని ఎవరికీ అమ్మకపోయినా ఇలాంటిది ఎందుకు వచ్చిందని వారు కంగారుతో నగరానికి చేరుకుంటారు. ముందుగా సిద్ధం చేసిన ప్లాన్ ప్రకారం సామాన్యులైన వారితో ఆ ఇల్లు తాము కొన్నామంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడుతూ రాజీకి వచ్చేలా చూస్తారు. అప్పుడు 'అన్న' రంగంలోకి దిగుతారు. ఇరువురినీ పిలిపించి 'గొడవ ఎందుకు' అంటూ కొంత మొత్తం అసలు యజమానుల చేత దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్న తన అనుచరులకు ఇప్పిస్తారు. ఇలా నగరంలో చాపకింద నీరులా అనేక దందాలు, సెటిల్‌మెంట్లు జరిగాయి. ఎన్నికల నేపథ్యంలో అన్న అరాచకాలు ఎక్కడ తమ కొంప ముంచుతాయోనన్న భయంతో టీడీపీ, బీజేపీ అభ్యర్థులున్నారు. 'ఖచ్చితంగా ఆ ప్రభావం ఎంతో కొంత పడుతుందని' ఓ బీజేపీ అభ్యర్థి వ్యాఖ్యానించడం అన్న అరాచకాలపై వారు ఎంత ఆందోళనతో ఉన్నారో అర్థమవుతోంది. ఇప్పటి వరకు కష్టపడిదంతా తమ తప్పు లేకపోయినా వృథా అవుతుందేమోనన్న భయం వెంటాడుతోంది.

ఓవరాల్ చాంపియన్ తూర్పుగోదావరి క్లస్టర్

హ్యాండ్‌బాల్ పోటీల్లో అన్ని విభాగాల్లోనూ విన్నర్స్‌గా నిలిచిన జిల్లా క్లస్టర్ జట్లు

శృంగవరపుకోట రూరల్ :

హ్యాండ్‌బాల్ పోటీల్లో తూర్పుగోదావరి క్లస్టర్ జట్లు అన్ని విభాగాల్లో విన్నర్స్‌గా నిలిచి, జిల్లా ఓవరాల్ చాంపియన్స్‌గా నిలిచింది. ఎస్.కోట మండలం, కిల్తంపాలెం జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజుల పాటు హోరాహోరీగా జరిగిన రీజనల్ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు సోమవారం సాయంత్రంతో ముగిశాయి. కర్నాటక, కేరళ, పాండిచ్చేరి, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎనిమిది క్లస్టర్ల నుంచి వచ్చిన వివిధ విభాగాలకు చెందిన బాలబాలికల జట్లు హ్యాండ్‌బాల్ మీట్–2017లో తలపడ్డాయి. ఈ జట్లలో అన్ని విభాగాల్లోనూ కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో చదువుతున్న బాలబాలికలు అధిక సంఖ్యలో ఉండటం విశేషం. విజేతలకు నవోదయ విద్యాలయాల హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ కమిషనర్ ఎ.యుగంధర్‌రెడ్డి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. త్వరలో బీహార్ రాష్ట్రంలోని వైశాలిలో జరుగబోయే జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తా చూపాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ కమిషనర్ ఎ.యుగంధర్‌రెడ్డిని పలు క్లస్టర్ల సిబ్బంది, శ్రీకాకుళం, విజయనగరం జేఎన్‌వీ ప్రిన్సిపాళ్లు ఘనంగా సన్మానించారు. మూడు రోజుల పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, ఉత్తమ క్రీడాకారులకు ఇచ్చే బహుమతుల వ్యయాన్ని కిల్తంపాలెం జేఎన్‌వీ పూర్వ విద్యార్థులు యు.భానుప్రకాష్ సమకూర్చారు. మరో పూర్వ విద్యార్థి డి.జయరామ్ క్రీడాపర్యవేక్షకులకు టీషర్టులను బహూకరించారు. పూర్వ విద్యార్థులిద్దరినీ డిప్యూటీ కమిషనర్ ఎ.వై.రెడ్డి, ప్రిన్సిపాల్ అంజయ్యలు అభినందించారు. స్థానిక జేఎన్‌వీ పీఈటీ జనార్ధననాయుడు హ్యాండ్‌బాల్ పోటీల నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.సత్యవతి వందన సమర్పణ చేయగా ఆంగ్ల ఉపాధ్యాయుడు రవిరాజు, కుమారి వినీతలు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. మూడు రోజుల పోటీలకు సహాయ పర్యవేక్షకులుగా శ్రీకాకుళం నవోదయ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, కిల్తంపాలెం నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ దామా అంజయ్యలు పాల్గొన్నారు.

రైలు ఢీకొని యువకుడి మృతి

రాజమహేంద్రవరం క్రైం : రైలు ఢీకొన్న సంఘనలో ఓ యువకుడు మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం రేగుళ్లపాడు గ్రామానికి చెందిన అంబటి యుగంధర్(27) డిగ్రీ పూర్తి చేసి రాజమహేంద్రవరంలోని ఒక స్టడీ సెంటర్‌లో ప్రవేశ పరీక్షల కోసం నాలుగేళ్లుగా శిక్షణ పొందుతున్నాడు. ఆదివారం ఉదయం టిఫిన్ తీసుకువచ్చేందుకు వెళ్లి తిరిగి వస్తూ రాజమహేంద్రవరం ప్రధాన రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా గూడ్స్ ట్రైన్ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. యుగంధర్‌కు వినికిడి సమస్య ఉండటంతో రైలు హారన్ వినిపించకపోవడంతో ప్రమావశాత్తు మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'చౌక'బారు దోపిడీ

▶ మొదటి పేజీ తరువాయి

నిలువు దోపిడీ చేస్తున్నారు. వచ్చే అరకొర కమీషన్లు, నిర్వహణ వ్యయంతో లబోదిబోమంటున్న రేషన్ డీలర్లు అధికార పార్టీ నేతల వసూళ్ల దందాకు హడలిపోతున్నారు. అడిగిన మేరకు ఇవ్వకపోతే ఎదురయ్యే ఇబ్బందులను తలుచుకుని ఎటూ చెప్పుకోలేక ముడుపులు సమర్పించుకుంటున్నారు.

ప్రతీనెలా రూ. 2 లక్షలకు పైగా వసూళ్లు...

జిల్లా కేంద్రం కాకినాడలోని అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి, అతని బంధువుల ఇబ్బందులకు చౌకడిపో డీలర్లు కూడా బాధితులుగా మారిపోయారు. కాకినాడలో దాదాపు 117 రేషన్ దుకాణాలున్నాయి. దాదాపు 77 వేల 152 రేషన్ కార్డులు ద్వారా ప్రజలకు రేషన్ సరుకులు అందిస్తున్నారు. మెజార్టీ చౌకడిపోల నుంచి నెలవారీ వసూళ్ల వ్యవహారం చాలా కాలంగా గుట్టుగా సాగిపోతోంది. ఆయా రేషన్ దుకాణాల పరిధిలోని ఒక్కో రేషన్ కార్డుకు నెలకు రూ.3లు చొప్పున కార్పొరేషన్ పరిధిలో నెలకి 2 లక్షల 31 వేలు చొప్పున ముక్కుపిండి వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. వీటిని వసూళ్లు చేసేందుకు అధికార పార్టీకి చెందిన వ్యక్తులతో నాలుగైదు బృందాలు ఏర్పడ్డాయి. వీరికి అనుకూలంగా ఉండే డీలర్లు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారన్నది ఇక్కడ హాట్‌టాపిక్‌గా మారింది. ఇలా నెలవారీ మామూళ్లను క్రమం తప్పకుండా తమ జేబుల్లో వేసుకుంటున్నారన్న విమర్శలున్నాయి.

పీడీఎస్ బియ్యం పైనా కమీషన్లు...

చౌక డిపోల్లో కార్డుదారులకు సంబంధించిన కిలో రూపాయి బియ్యాన్ని కొనుగోలు చేసే వ్యాపారం కూడా అధికార పార్టీ కనుసన్నల్లో జోరుగానే సాగుతోంది. పీడీఎస్ బియ్యాన్ని డీలర్ల నుంచి కొందరు పెద్ద ఎత్తున కొనుగోలు చేసే వ్యాపారంలో కూడా గట్టిగానే దండుతున్నారనే విమర్శలున్నాయి. ఇలా రేషన్ దుకాణాలను అడ్డుపెట్టుకుని నెలనెలా లక్షల్లోనే గుంజుతున్నారని బయటపడని డీలర్లు భగ్గుమంటున్నారు.

దాడులతో లొంగదీసుకుని...

వసూళ్లకు సహకరించని రేషన్ డీలర్లను లొంగదీసుకునేందుకు అనేక ఎత్తులు వేస్తున్నారు. నచ్చని డీలర్లపై రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారుల ద్వారా దాడులు చేయించి కేసులు పెట్టిస్తున్నారు. తరువాత అదే పార్టీకి చెందిన సదరు ప్రజాప్రతినిధి సీజ్ చేసిన దుకాణాన్ని తిరిగి అనుమతించేందుకు రూ.లక్ష వరకు డిమాండ్ చేయడం, అనక యథావిధిగా పనిచేసుకునేలా అనుమతి ఇప్పించడం ఇక్కడ సర్వసాధారణమైపోయిందంటున్నారు. గడచిన మూడేళ్లలో 20 నుంచి 25 దుకాణాలపై దాడులు చేయించి డీలర్లను లొంగదీసుకున్నారన్న విమర్శలున్నాయి. అధికారంలోకి రాక ముందు కేసులున్న అనేక దుకాణాల విషయంలో కూడా మధ్యవర్తిత్వం జరిపారని ఆరోపణలున్నాయి. సొమ్ములు తీసుకుని వాటికి కూడా అనుమతి ఇచ్చారన్న వాదన ఆ వర్గాల్లో వినిపిస్తోంది.

అక్రమాలకు పాల్పడక తప్పదు

నేతలకు ముడుపులు చెల్లించుకోవాలంటే అక్రమాలు చేయక తప్పదు. చేతి సొమ్ము ఇచ్చే పరిస్థితి ఉండదు. కాదనలేక ఒకర్ని కొట్టి ఇంకొకరికి పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. ఒకర్ని సంతృప్తి పరచడానికి అడ్డదారులు తొక్కాల్సిన పరిస్థితి నెలకుంది. దీంతో కొందరు అవకాశం మేరకు దారి తప్పుతున్నారు. కాకపోతే, ఏ ఒక్కరూ బయటపడలేని పరిస్థితిలో ఉన్నారు. టార్గెట్ అయిపోతామని కిమ్మనకుండా ఉంటున్నారని ఓ వ్యాపారి, మరో డీలరు 'సాక్షి' వద్ద వాపోయారు.

కూలీలపైకి దూసుకెళ్లిన బస్సు


రోడ్డుపై పడి ఉన్న క్షతగాత్రులు

- ఒకరి మృతి
- మరొకరికి తీవ్ర గాయాలు

గొల్లప్రోలు (పిఠాపురం) : ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఒక వ్యవసాయ కూలీ మృతి చెందగా, మరో కూలీ తీవ్రగాయాలపాలై చికిత్స పొందుతున్నారు. పొలం పనులు ముగించుకుని సైకిల్‌పై వస్తున్న సింగం అప్పారావును, మేకలకు పచ్చిరొట్ట పట్టుకుని నడుకుని వస్తున్న గాడా రామారావును స్థానిక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. వారిద్దరినీ సుమారు వందమీటర్ల మేర లాక్కొని పోయింది. దీంతో స్థానికులు బస్‌ను నిలిపివేశారు. అనంతరం 108కు ఫోన్ చేసినా స్పందించలేదు. గాయపడ్డ ఇద్దరూ అరగంట పాటు రోడ్డుపై రక్త మడుగులో కొట్టుమిట్టాడారు. విషయం తెలుసుకున్న బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆటోపై పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసం తరలించారు. రామారావు తలకు బలమైన గాయం కావడంతో మృతి చెందగా, అప్పారావు చికిత్స పొందుతున్నాడు.

స్పందించని 108

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108కు ఫోన్ చేసారు. కాగా కాల్‌సెంటర్ నుంచి ఎటువంటి సమాధానం రాలేదు. 108కు ఫోన్ చేసినా స్పందన రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. గొల్లప్రోలుకు ప్రత్యేకంగా 108 ఏర్పాటు చేసినప్పటికీ అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఆవేశానికి లోనయ్యారు. ఇక్కడకు మంజూరుచేసిన 108ను ఇతర ప్రాంతాలకు తరలించడంపై మండిపడ్డారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలని పలువురు కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


మృతి చెందిన మహేష్

చింతూరు(రంపచోడవరం): దినకార్యానికి వస్తూ రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చింతూరు మండలం బుర్కనకోట వద్ద జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. చింతూరులోని శబరిఒడ్డుకు చెందిన బొగరి మహేష్(25) కొంత కాలంగా తెలంగాణ రాష్ట్రం భద్రాచలంలో నివాసముంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం చింతూరులో బంధువుల ఇంట్లో దినకార్యం వుండగా వర్షం పడుతుండడంతో భార్యను బస్సుపై పంపించి అతను ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. ఈ క్రమంలో బుర్కనకోట సమీపంలో వచ్చేసరికి వాహనం అదుపుతప్పి కిందపడడంతో తలకు బలమైన గాయమై మహేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని చింతూరు తరలించి పోస్ట్‌మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఏడాది బాబు వున్నారు.

గోదావరి నదిలో దిగి వ్యక్తి మృతి

రాజమహేంద్రవరం క్రైం : గోదావరి నదిలోకి స్నానానికి దిగిన వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆల్కాట్‌తోట, ఆశ్రమం వీధికి చెందిన అప్పారి దుర్గాప్రసాద్ (46) రెండు రోజుల క్రితం మతి స్థిమితం లేక ఇంటి నుంచి బయటకు వచ్చేశారు. గోదావరిలో స్నానానికి దిగి ప్రమాదవ శాత్తు మృతి చెందారు. సోమవారం దుర్గాలమ్మ ఘాట్ వద్ద ఆయన మృతదేహాన్ని స్థానికులు గుర్తించి టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లంచం కేసులో ఉద్యోగికి రెండేళ్ల జైలు

రాజమహేంద్రవరం క్రైం : లంచం తీసుకుంటూ పట్టుబడిన కేసులో ప్రభుత్వ ఉద్యోగికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఏసీబీ కోర్టు తీర్పు సోమవారం ఇచ్చింది. రాజమహేంద్రవరం ఏసీబీ డీఎస్పీ ఎం. సుధాకర్ రావు కథనం ప్రకారం 2003 ఆగష్టు 6న ధవళేశ్వరం గ్రామానికి చెందిన శ్రీనివాస రెడ్డి లేబర్ కాంట్రాక్టు లైసెన్స్ పొడిగింపు కోసం రాజమహేంద్రవరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయానికి దరఖాస్తు చేశారు. సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వేదాంతం భాస్కర నరసింహమూర్తి రూ.1500 లంచం డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. లంచం తీసుకుంటుండగా నరసింహమూర్తి ని పట్టుకుని కేసు నమోద చేశారు. కేసు విచారణలో భాగంగా ఏసీబీ కోర్టు జడ్జి ఎం. వెంగయ్య ముద్దాయి వేదాంతం భాస్కర నరసింహమూర్తి కి రెండేళ్ల జైలు , రూ. 5వేల జరిమానా విధించారు.

వాగులో ఆటో గల్లంతు


సురక్షితంగా బయటపడ్డ యువకులు


లబ్బర్తి వద్ద చిన్నేరులో గల్లంతైన ఆటోకోసం గాలిస్తున్న యూనియన్ సభ్యులు, స్థానిక యువకులు

రాజవొమ్మంగి (రంపచోడవరం) : ఎడతెరిపిలేని వర్షాలకు మన్యంలో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. సోమవారం రాజవొమ్మంగిలో ఓ మోస్తరు వర్షం (8.3 ఎంఎం) నమోదైనప్పటికీ ఎగువన విశాఖజిల్లా ఏజెన్సీ ప్రాంతంలో కురుస్తున్న భారీ వానలకు మండలంలోని మడేరు, చిన్నేరు, పెద్దేరు పొంగి ప్రవహిస్తున్నాయి. లబ్బర్తి పంచాయతీ నెల్లిమెట్ల కాలనీ సమీపంలో పొంగి ప్రవహిస్తున్న చిన్నేరు లోలెవెల్ కాజ్‌వేను దాటుతూ ఆటో గల్లంతైంది. అందులో డ్రైవర్ కం ఓనర్‌తో పాటు మరో ముగ్గురు గిరిజన యువకులు ఆటోలోంచి దూకి చెట్టుకొమ్మల సహాయంతో బయటపడగలిగారు. రాజవొమ్మంగి ఎంకే రైస్ మిల్లులో ధాన్యం ఆడించి ఆటోలో ఇంటికి వెళుతుండగా వాగు మధ్యలోకి వచ్చిన తరువాత ఈ ప్రమాదం సంభవించింది. నీరు తక్కువగా వుందని కాలువ దిగామని అయితే ఉన్నట్లుండి వాగు ఒక్కసారిగా పొంగిందని దీంతో ఆటోతో పాటు వరదనీటిలో కొట్టుకొని పోయామని ఆటో యజమాని బొరగా చిన దుర్గాప్రసాద్ అన్నాడు. బియ్యం బస్తాలు కొట్టుకొని పోయాయని వాపోయాడు. దుర్గాప్రసాద్‌తో పాటు మిరియాల లోవ సత్యనారాయణ, మాడెం రామకృష్ణ, పొట్టబోయిన చిన్నారావు స్వల్ప గాయాలతో ఈ ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఆటో కోసం గాలింపు ముమ్మరం చేసినా ఉధృతంగా ప్రవహిస్తున్న వరదనీటిలో దాని జాడ రాత్రి 7 గంటలకు కూడా తెలియరాలేదు.


ప్రాణాలతో బయట పడ్డ గిరిజన యువకులు

ప్రమాదం నుంచి బయటపడ్డ ఎంపీడీవో


ప్రమాదానికి గురైన ఎంపీడీఓ కారు

రాజవొమ్మంగి (రంపచోడవరం) : ఎంపీడీఓ కేఆర్ విజయ సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకొని సురక్షితంగా బయటపడ్డారు. రంపచోడవరంలో జరుగుతున్న అధికారిక సమావేశానికి ఆమె రాజవొమ్మంగి నుంచి కారులో బయలుదేరారు. రంపచోడవరం సమీపంలోని పెద బీరంపల్లి గ్రామ సమీపంలో ముందుభాగంలో ఎడుమవైపు టైర్ పేలిపోవడంతో అదుపు తప్పి కారు రోడ్ దిగువకు పోయింది. కొద్దిగా వుంటే కారు దిగువన గల పెద్దలోయలో పడిపోయేదని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే కారు ఒక చప్టాకు గుద్దుకొని అక్కడే ఆగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఎంపీడీఓ కేఆర్ విజయను ఫోన్‌లో సంప్రదించగా చిన్నిచిన్ని గాయాలు తప్ప తనకేం కాలేదని, క్షేమంగానే వున్నానని తెలిపారు. అనంతరం ఆమె సమావేశానికి హాజరయ్యారు. ప్రమాదం జరిగిన కార్‌లో ఆమెతో పాటు ప్రయాణిస్తున్న సీనియర్ అసిస్టెంట్ సురేష్, కార్ డ్రైవర్ ఈ ప్రమాదం నుంచి బయటపడ్డారు.

బాధితులను ఆస్పత్రికి తరలించిన ఏఎస్పీ


క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్న అడిషనల్ ఎస్పీ దామోదర్

ముమ్మిడివరం : ఎదురెదురుగా వస్తున్న రెండు మోటారు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రగాయాలపాలయ్యారు. యానాంకు చెందిన కొక్కిరి గడ్డ వీరబాబు ఆదివారం రాత్రి మోటారు బైక్‌పై ముమ్మిడివరం నుంచి తిరిగి వెళ్తున్నారు. చిన కొత్తలంకకు చెందిన పొత్తూరి సుబ్బరాజు, శివవర్మలు బైక్‌పై మురమళ్ల నుంచి స్వగ్రామం వెళ్తుండగా అన్నంపల్లి సెంటర్‌లో ఒకరికొకరు ఢీకొట్టారు. ఈఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ సమయంలో అమలాపురం నుంచి కాకినాడ వెళ్తున్న జిల్లా అడిషనల్ ఎస్పీ దామోదర్ సంఘటనాస్థలంలో ఆగి క్షతగాత్రులను ఆదుకున్నారు. 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి వారిని అమలాపురంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా వారికి పూర్తిస్థాయిలో వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈమేరకు ముమ్మిడివరం ఎస్సై బి.ప్రభాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తృటిలో తప్పిన బస్సు ప్రమాదం



భట్నవిల్లి కాలువలోకి వరిగి పోయిన బస్సు

అమలాపురం రూరల్ : కళాశాల విద్యార్థుల తో వెళుతున్న బస్సు కిమ్స్ ఆసుపత్రి గేట్ వద్ద అదుపు తప్పి పంటబోదిలోకి ఒరిగిపోయింది. అయితే అందులో ఉన్న విద్యార్థులు క్షేమంగా బయటపడటంతో తృటిలో ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం ముమ్మిడివరం మండలం అనాతవరం ప్రసిద్ధ ఇంజినీరింగ్ కళాశాల బస్సు రావులపాలెం మండలం ఈతకోట నుంచి విద్యార్థులతో కళాశాలకు వెళ్తోంది. ముందు వెళుతున్న మరో ఇంజినీరింగ్ కళాశాల బస్సు డ్రైవర్ బ్రేక్ వేయడంతో వెనక వస్తున్న ప్రసిద్ధ ఇంజినీరింగ్ కళాశాల బస్సు అదుపు తప్పి పక్కనే ఉన్న భట్నవిల్లి కాలువలోకి ఒరిగిపోయింది. దీంతో విద్యార్థులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. బస్సు డ్రైవర్ బ్రేక్ వేయడంతో అదుపు తప్పి కాలువ రిటైనింగ్ వాల్‌ను ఢీకొని పక్కన ఉన్న బోదిలో ఒరిగిపోయింది. పంట కాలువకు రిటైనింగ్ వాల్ లేకుంటే పెను ప్రమాదం జరిగేది. ఎస్సై ఐజీ గజేంద్రకుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

మృతురాలి ఆచూకీ లభ్యం

ఆత్రేయపురం : అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన యువతి రావులపాలెం తెనుకుళ్ల కొత్త కాలనీకి చెందిన వివాహిత దూది కామాక్షి (25)గా పోలీసులు గుర్తించారు. ఆత్రేయపురం మండలం లొల్ల –ర్యాలి కాలువ వద్ద లభ్యమైన మృతదేహం రావులపాలెంకు చెందిన దూది రాంబాబు భార్యగా పోలీసులు గర్తించారు. హత్యా, అత్మహత్యా అనే కోణంలో దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు ఎస్సై జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు.


హత్యకేసులో ఇద్దరికి జీవిత ఖైదు

రాజమహేంద్రవరం క్రైం : ప్రియుడితో కలసి భర్తను హత్య చేసిన కేసులో నిందితులకు జీవిత ఖైదీ విధిస్తూ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2011 జూలై 25న కాట్రావుల పల్లి గ్రామానికి చెందిన తాతపూడి వీరబాబు హత్యకు గురయ్యాడు. ఈ కేసును అప్పటి జగ్గంపేట సీఐ ఆర్.సుబ్రహ్మణ్యేశ్వరరావు నమోదు చేయగా, అప్పటి డీఎస్పీ డీఎస్పీ కరణం కుమార్ దర్యాప్తు చేశారు. కాకినాడకు చెందిన కుమారితో వీరబాబుకు వివాహమైంది. తొమ్మిది సంవత్సరాలు కాపురం చేశారు. కాట్రావులపల్లి పల్లపు వీధికి చెందిన కందా నాగేశ్వరరావుతో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్టు భర్త వీరబాబుకు తెలిసింది. దీంతో ఆ దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. భర్త అడ్డు తొలగించుకోవాలనుకున్న కుమారి ప్రియుడు కందా నాగేశ్వరరావుతో కలిసి పథకం వేసింది. 2011 జూలై 25 అర్ధరాత్రి భర్త వీరబాబు గాఢనిద్రలో ఉండగా ఇంటి తలుపులు తెరిచి కందా నాగేశ్వరరావును ఇంట్లో కి రప్పించింది. ఇద్దరూ కలసి వీరబాబు మెడకు తాడు బిగించి హత్య చేశారు. దీనిపై వీరబాబు తండ్రి తాతపూడి అప్పారావు జగ్గంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఐ కేసు నమోదు చేశారు. నిందితులను విచారణ చేయగా తామే హత్య చేసినట్టు ఒప్పుకున్నారు. ఈ కేసును రాజమహేంద్రవరం ఎస్సీ,ఎస్టీ కోర్టు విచారణ చేపట్టింది. ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి సి.యామిని సోమవారం తీర్పునిస్తూ నిందితులపై నేరం రుజువు కావడంతో కందా నాగేశ్వరరావు , కుమారిలకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు. ఒక్కొక్కరికి రూ.100 వంతున జరిమానా విధించారు. ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాషిణి వాదించి నిందితులను శిక్షపడేలా చేశారు. వివరాలను జగ్గంపేట ఎస్సై ఎం.డి. ఆలీ, సీఐ కాశీ విశ్వనాథం వెల్లడించారు.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

సూర్యదేవుని సన్నిధిలో ఇస్రో శాస్త్రవేత్త రామకృష్ణన్

జి.మామిడాడ (పెదపూడి) : గ్రామంలో ప్రసిద్ధి చెందిన సూర్యనారాయణమూర్తి వారి ఆలయాన్ని బెంగళూరుకు చెందిన ఇస్రో శాస్త్రవేత్త సోమవారం రాత్రి సందర్శించారు. ఇస్రోకు చెందిన హెడ్ హెచ్ఆర్‌డీడీ, పీపీఈజీ వి.రామకృష్ణన్ తన కుటుంబ సభ్యులతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడికి రావడం చాల సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో కొన్ని ప్రసిద్ధ ఆలయాలను దర్శించుకోనున్నట్టు తెలిపారు.



కుటుంబ సభ్యులతో కలసి స్వామివారిని దర్శించుకున్న రామకృష్ణన్

కులధ్రువీకరణ పత్రాలకు వినతి

రంపచోడవరం/గంగవరం : గౌడు కులస్తులకు కులధ్రువీకరణ పత్రాలు మంజూరులో జాప్యాన్ని నివారించి సకాలంలో ఆన్‌లైన్ ద్వారా అందజేయాలని ఏజెన్సీ గౌడు సంఘం నాయకులు మట్టా నాగరాజు, వీర్రాజు, గూడవల్లి ప్రభాకర్, నండూరి భాస్కర్, సత్తబాబు, బుర్రే రాంబాబు తదితరులు విజ్ఞప్తి చేశారు.

సోమవారం రంపచోడవరం వచ్చిన శాసనసభా ఎస్టీ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావుకు, సభ్యులకు ఏజెన్సీ గౌడు సంఘం నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. సకాలంలో పత్రాలు సమర్పించకపోవడంతో ప్రభుత్వ రాయితీలను, తమ పిల్లల విద్యా, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నామన్నారు.

నేడు గూటం స్వామికి తెలుగు భాషా పురస్కారం

రాజమహేంద్రవరం కల్చరల్ :

ప్రముఖ కవి, తెలుగు భాషాభివృద్ధి సమితి అధ్యక్షుడు డాక్టర్ గూటం స్వామికి రాష్ట్ర ప్రభుత్వం తెలుగుభాషా పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మేరకు సాంస్కృతికశాఖ సంచాలకుని నుంచి లేఖను అందుకున్నట్టు గూటం స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయవాడ, తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే ఒక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందకుంటానని గూటం స్వామి పేర్కొన్నారు.



డాక్టర్ గూటం స్వామి

తెలుగు రక్షణ వేదిక జాతీయ కార్యదర్శిగా డాక్టర్ ప్రతాప్

సఖినేటిపల్లి (రాజోలు) : తెలుగు రక్షణ వేదిక జాతీయ కార్యదర్శిగా సఖినేటిపల్లికి చెందిన కవి, రచయిత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఎంపికయ్యారు. విజయవాడలో జరిగిన వేదిక కోర్ కమిటీ సమావేశంలో ఈ మేరకు కమిటీ తనను ఎంపిక చేసినట్టుప్రతాప్ సోమవారం విలేకర్లకు వివరించారు. వేదిక జాతీయ అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ నుంచి తనకు సమాచారం అందిందని తెలిపారు. తెలుగు భాషా పరి రక్షణ ధ్యేయంగా తెలుగు వినపడాలి, తెలుగు కనబడాలి అనే నినాదంతో తెలుగు భాష, సంస్కృతి, సాహిత్యం, కవిత్వం తదితర అంశాలపై వేదిక పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతాప్ ఎంపికపై రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



కత్తిమండ ప్రతాప్

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	9,000 – 9,400
కొత్త కొబ్బరి (రెండో రకం)	8,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	10,000
గటగట (వెయ్యి)	6,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9,000
గటగట (వెయ్యి)	5,500
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	7,800 – 8,000
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	8,000 – 8,300
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,180
ఒక కిలో	160

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు

ఉచిత గదులు, రూ.50, రూ.100, రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు..

సహస్రదీపాలంకరణ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళ పాదపద్మారాధన



ఓం నమో వేంకటేశాయ

ఆక్వా మార్కెట్


వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20	కౌంట్	620	46–47 ॥	370
25	॥	520	50 ॥	360
30	॥	450	51–60 ॥	330
32	॥	430	63–70 ॥	310
40	॥	410	73–80 ॥	290
42	॥	390	83–90 ॥	270
43–45	॥	380	93–100 ॥	250

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	450
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	100	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	430
చక్కెరకేళీ (ఎరుపు)	300	600

అన్నవరం సమాచారం



అన్నవరం : సత్యదేవుని ఆలయానికి మంగళవారం వచ్చే భక్తులకు స్వామివారి దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 50, ఇతర సత్రాలలో 100 గదులు ఖాళీ ఉన్నాయి. స్వామివారిని సోమవారం పదివేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 976 జరిగాయి. తొమ్మిది మంది భక్తులు సత్యదేవుని నిత్యకల్యాణం టిక్కెట్లు కొనుగోలు చేసి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ.80,500 విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.పది లక్షల ఆదాయం సమకూరింది.

మే హెల్ప్‌యూ ఫోన్ నంబర్:08868–239999
రిసెప్షన్ ఫోన్ నంబర్: 08868–238163

బుల్లితెర W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్ర్కీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 29.7° / కనిష్టం : 25.6°

నేడు : ఈదురు గాలులతో ఓ మోస్తరు వాన కురవొచ్చు. ఉదయం వేడిగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమౌతుంది. గరిష్టం : 32డి. కనిష్టం:26 డి.

రేపు : పలుచోట్ల వర్షం పడవచ్చు. ఆకాశం మేఘావృత మౌతుంది. ఉదయం నుంచి తేలికపాటి గాలులు వీస్తాయి. గరిష్టం : 32 డి. కనిష్టం : 25 డి.

గురువారం : పలు ప్రాంతాల్లో వాన పడొచ్చు. తేలికపాటి గాలులువీస్తాయి.ఆకాశంమేఘావృమౌతుంది. గరిష్టం : 33 డి. కనిష్టం : 25 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.


2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.

విచారణ కౌంటర్ 0883, 2487009

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883–2004002



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, కంబాలచెరువు - గంగాధర్ : 80999 95559, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745

- ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు
- ప్లింత్‌ల ఎత్తు పెంచడంలో అశ్రద్ధ
- నిబంధనలు పాటించని అధికారులు
- ఆందోళన చెందుతున్న ప్రజలు

ఎన్నాళ్లీ నిర్లక్ష్యం?

కోటగుమ్మం (రాజమహేంద్రవరం సిటీ) :

నగరంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదభరితంగా ఉన్నాయి. చిన్న పిల్లలకు సైతం అందే ఎత్తులో ఉండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పిల్లలు ఆడుకునే సమయంలో పొరపాటున వాటిని ముట్టుకుంటే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా గృహ, గృహేతర, వాణిజ్య అవసరాలకు విద్యుత్ సరఫరా అవుతోంది. వీటిలో 3–ఫేజ్, సింగిల్ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నాయి. వీటి సమీపంలోకి ప్రజలు, మూగ జీవాలు వెళ్లకుండా చుట్టూ కంచె వేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్న నిబంధన ఉంది. కానీ నగర పాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేసిన ఏ ఒక్క దానికీ కంచె ఏర్పాటు చేయలేదని ఆ శాఖ అధికారులే అంగీకరిస్తున్నారు.

నగరంలో పుష్కరాల సందర్భంగా 2015లో ఏర్పాటు చేసిన వాటితో కలిపి దాదాపు 5000లకు పైనే ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నాయి. చాలా చోట్ల వీటిని బాగా కిందికి ఏర్పాటు చేశారు. వీటి ఎత్తు పెంచాలంటే శ్రమతో కూడుకున్న పని కావడంతో ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. ఇటీవల విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుపై కొత్త మార్గదర్శకాలు విడుదల చేశారు. గతంలో నిర్మించిన ఐదడుగుల ప్లింత్‌ను ఏడడుగుల ఎత్తు వరకూ పెంచాలని, కొత్తగా నిర్మించే ప్లింత్‌లను ఏడగులు నిర్మించి దానిపై ట్రాన్స్‌ఫార్మర్ అమర్చాలని నిర్దేశించారు. నగరంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ ఫార్మర్ల విషయంలోనూ ఎక్కడా ఈ నిబంధనలు అమలు చేస్తున్న దాఖలాలు లేవు.

పాత ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మలను కూల్చేసి వాటి స్థానంలో పిల్లర్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ విధంగా చేసినట్టు, చేస్తున్నట్టు ఎక్కడా కనిపించడం లేదు. తక్కువ ఎత్తులోనే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చాలా ప్రాంతాల్లో రెండు మూడు అడుగుల ఎత్తులోనే ఉన్నాయి. ఉన్నతాధికారులు తక్షణం స్పందించి నిబంధనల మేరకు ట్రాన్స్‌ఫార్మర్ల ఎత్తు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



దానవాయిపేటలో మూడు అడుగుల ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్



ఎస్‌బీఐ కాలనీలో రెండు అడుగుల ఎత్తులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ట్రాన్స్‌ఫార్మర్ల ఎత్తు పెంచాలి

నగరంలో చాలా వరకూ ట్రాన్స్‌ఫార్మర్లు చేతికి అందే ఎత్తులో ఉన్నాయి. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటి ఎత్తు పెంచాలి. ముఖ్యంగా పాఠశాలల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల ఎత్తు వెంటనే పెంచాలి.

– పెనుమజ్జ ఉమాదేవి, రాజమహేంద్రవరం

చుట్టూ రక్షణ గోడ నిర్మించాలి

చేతికి అందే ఎత్తులో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ గోడ లేదా ఇనుప కంచె ఏర్పాటు చేయాలి. లేకుంటే వెంటనే ప్లింత్‌ల ఎత్తు పెంచాలి. అలా చేయడం వల్ల మూగ జీవాల ప్రాణాలను రక్షించగలుగుతాం.

– జి.రవీంద్రప్రసాద్, రాజమహేంద్రవరం

వృద్ధాశ్రమంలో సుమన్ జన్మదిన వేడుకలు



వృద్ధులకు గొడుగులు పంపిణీ చేస్తున్న రాంబాబు

దానవాయిపేట (రాజమహేంద్రవరం సిటీ) : ప్రముఖ సినీనటుడు, స్వర్ణాంధ్ర సేవా సంస్థ గౌరవ సలహాదారు సుమన్ పుట్టిన రోజు వేడుకలు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సంస్థ నిర్వాహకులు, లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు గుబ్బల రాంబాబు నేతృత్వంలో వృద్ధులతో కేక్ కట్ చేయించారు. వృద్ధులకు గొడుగులు, ఉన్ని దుస్తులు అందజేశారు. అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సేవా సంస్థ ప్రారంభం నుంచి సుమన్ సంస్థ అభివృద్ధికి ఎంతో సహకరించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనివాస్, దుర్గాదేవి, త్రివేణి, జి.గంగాధర్, వై.శశికళ తదితరులు పాల్గొన్నారు.

ఖాసింకు మదర్ థెరిస్సా జాతీయ అవార్డు



ఖాసింను జాతీయ అవార్డుతో సత్కరిస్తున్న దృశ్యం

దానవాయిపేట (రాజమహేంద్రవరం సిటీ) : రాష్ట్ర బీసీ ప్రజాసంక్షేమ సంఘం యూత్ ప్రెసిడెంట్ షేక్ మహ్మద్ ఖాసింకు విశ్వమాత మదర్ థెరిస్సా జాతీయ అవార్డు లభించింది. ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక, సాంస్కృతికశాఖ, ఫిలాంత్రోఫిక్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వమాత మదర్ థెరిస్సా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం ఈ నెల 26న విజయవాడలో జరిగింది. రాజమహేంద్రవరానికి చెందిన షేక్ మహ్మద్ ఖాసిం పేద విద్యార్థులను దత్తత తీసుకుని చదివించడంతో పాటు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేసినట్టు ఫిలాంత్రోఫిక్ సొసైటీ వ్యవస్థాపకులు అద్దంకి రాజయోనా తెలిపారు.

రేపు ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం వద్ద ధర్నా

దానవాయిపేట (రాజమహేంద్రవరం) : దానవాయిపేటలోని ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించనున్నట్టు జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.మోహన్‌రావు, సత్యనారాయణరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈపీఎఫ్ కార్మికులకు కనీస పింఛను రూ.6500 ఇవ్వాలని, ఈఎస్ఐ ద్వారా వైద్యం అందించాలని కోరుతూ నిర్వహించే ధర్నాలో పింఛన్‌దారులంతా పాల్గొనాలని కోరారు.

ఆధార్ ప్రక్రియ వెనుక విదేశీ మేధావుల కుట్ర

దానవాయిపేట(రాజమహేంద్రవరం) : ఆధార్ ప్రక్రియ వెనుక విదేశీ మేధావుల కుట్ర దాగి ఉందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ అనుమానం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వారంతపు సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ భద్రతను పరిపుష్టం చేయడం, అక్రమ వలసలను అరికట్టడం లక్ష్యంగా ఆధార్‌ను ప్రవేశ పెట్టినట్టు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. విదేశీ బహుళ జాతి కంపెనీలకు దేశంలో వ్యాపారం చేసుకునేందుకు ఆధార్ ద్వారా పాలకులు రాచబాట వేస్తున్నారని ఆరోపించారు.

'చైనా దురాగతాలను ఖండిద్దాం'

కంబాలచెరువు (రాజమహేంద్రవరం సిటీ) : చైనా దురాగతాలను యావత్తు విద్యార్థిలోకం ముక్తకంఠంతో ఖండించాలని ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్, జాతీయ కార్యవర్గ సభ్యుడు జయచంద్ర విజ్ఞప్తి చేశారు. ఆర్యాపురంలోని రాజేంద్ర సేవాసమితి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే దేశభక్తి, సేవాభావం అలవర్చుకోవాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల జీవిత చరిత్ర తెలుసుకుని, వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. చైనా వస్తువులను బహిష్కరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏబీవీపీ నగర నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఏబీవీపీ నగర అధ్యక్షుడిగా కె.సురేంద్ర, ఉపాధ్యక్షులుగా బెజవాడ ప్రణీత్, మురళి, కార్యదర్శిగా సుంకర బాలు, సంయుక్త కార్యదర్శులుగా జి.అరవింద్, వీరేంద్ర, అశిష్, కావ్య, మహిళా కన్వీనర్‌గా శాంతి, కో–కన్వీనర్లుగా శ్రీదేవి, సాందీవని ఎంపికయ్యారు.

ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి వ్యతిరేకంగా ర్యాలీ

కంబాలచెరువు (రాజమహేంద్రవరం సిటీ): ఇటీవల బీహార్, పంజాబ్, ఢిల్లీ నగరాల్లో బాబా గుర్మీత్‌సింగ్ అనుచరులు ప్రభుత్వ ఆస్తులను తగలబెట్టి, ఎంతోమంది వ్యక్తుల చావుకు కారణమైన సంఘటనలను ఖండిస్తూ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు డీలక్స్ సెంటర్, ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, నల్లమందు సందు, కోటగుమ్మం మీదుగా పుష్కర్‌ఘాట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఆ విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి మాట్లాడుతూ అ త్యాచారం కేసులో బాబాగుర్మీత్ సింగ్‌ను కోర్టు దోషిగా నిర్ధారించిందన్నారు. దీనిపై ఆయన మద్దతుదారులు రెచ్చిపోయి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేకాక, 30 మంది మృతికి కారకులయ్యారన్నారు. దొంగ బాబాల కోసం ఆరాచకాలు సృష్టించవద్దని, హింసావాదాన్ని విడనాడాలని ర్యాలీలో నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.సి.సాగర్, సి.ఫణికుమార్, ఎన్ఎస్ఎస్ పీఓ జి.వి.ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదిత్య కళాశాల విద్యార్థులు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనానికి రుసుం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం సిటీ) : గోదావరి నదిలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తే రుసుం చెల్లించాల్సి ఉంటుందని నగర పాలక సంస్థ కమిషనర్ వి.విజయరామరాజు సోమవారం తెలిపారు. మట్టితో చేసిన వినాయక విగ్రహాలకు ఏ విధమైన రుసుం చెల్లించనవసరంలేదన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన ఐదు అడుగుల విగ్రహానికి రూ.1000, ఏడు అడుగుల విగ్రహానికి రూ.2 వేలు, ఏడు నుంచి తొమ్మిది అడుగుల విగ్రహాలకు రూ.3 వేలు, తొమ్మిది నుంచి 11 అడుగులు విగ్రహానికి రూ.7,500, పన్నెండు అడుగులు, ఆపై విగ్రహాలకు రూ.10 వేల రుసుం వసూలు చేస్తారన్నారు. గోదావరి జలాలు కలుషితం కాకుండా నిర్వాహకులు ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు నగర పాలక సంస్థ మార్గదర్శకాలు విడుదల చేసినట్టు ఆయన తెలిపారు.

ఆటుపోట్లు!

- గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువు
- నిర్లక్ష్యం నీడన విద్యా సంస్థలు
- సమగ్ర క్రీడా సంస్కృతికి విఘాతం
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

గ్రామీణ ఆటలు ఉనికిని కోల్పోతున్నాయి. ప్రభుత్వం పాఠశాల స్థాయిలో క్రీడలకు పైసలు విదల్చకపోవడం ఒక కారణమైతే, కొన్ని కార్పొరేట్ శక్తులు క్రీడాకారుల కీర్తిని తమకు అనుకూలంగా మలచుకోవడం మరో కారణం. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని క్రీడలు, క్రీడామైదానాల పరిస్థితిపై 'సాక్షి' కథనం..

– కపిలేశ్వరపురం(మండపేట)





అధ్వానంగా ఉన్న కాలేరు జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలోనే నెట్ కట్టుకున్న దృశ్యం (అంతరచిత్రం) అధ్వానంగా ఉన్న వాకతిప్ప హైస్కూల్ మైదానం

జాతీయ క్రీడల దినోత్సవం నేపథ్యమిదీ...

ఇండియన్ హాకీ ప్లేయర్ ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆగస్టు 29న నేషనల్ స్పోర్ట్స్ డేగా జరుపుకొంటారు. ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో 1905లో పుట్టిన ధ్యాన్‌చంద్ హాకీలో 1928, 1932, 1936లలో గోల్డ్ మెడల్స్ సాధించాడు. 74 ఏళ్ల వయస్సులో 1978లో మృతిచెందారు. ఆయన పుట్టినరోజున ఢిల్లీలోని ధ్యాన్‌చంద్ స్టేడియంలో ఇండియన్ హాకీ టీమ్స్ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఆడిస్తారు. జీవితకాలంలో అధిక రోజులు ఆటకే కేటాయించడం, అకుంఠిత దీక్షతో ప్రతిభను ప్రదర్శించిన ధ్యాన్‌చంద్ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం.

ఆటకు చోటు కరువు

జిల్లాలో 462 జెడ్పీ, 285 మున్సిపల్, 28 ప్రభుత్వ, 155 ఎయిడెడ్ పాఠశాలలుండగా సుమారు మరో 3482 ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ స్థాయి విద్యా సంస్థలున్నాయి. ప్రైవేటు విద్యాసంస్థల్లో మైదానాలు లేని పరిస్థితి. ప్రభుత్వ పాఠశాలల్లోని మైదానాలు అధ్వానంగా ఉన్నాయి. వర్షం వస్తే చెరువులను తలపిస్తున్నాయి. ఆటలకు కనీసం రెండున్న ఎకరాల విస్తీర్ణం గల మైదానం అవసరమైనా.. కనీసం ఇండోర్ గేమ్స్ ఆడుకునేందుకు స్థలాలు లేవు.



గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం ఈ విన్యాసం (ఫైల్)

వ్యాయామ ఉపాధ్యాయుల కొరత

జిల్లాలోని యూపీ పాఠశాలలకు వ్యాయామ ఉపాధ్యాయుల మంజూరు లేదు. దీంతో అక్కడ విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. హైస్కూళ్లలోనూ పూర్తి స్థాయిలో పీఈటీల లేరు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పీఈటీ సర్టిఫికెట్ ఉన్న వారి పేర్లు రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు కానీ నియామకాలు జరపడం లేదన్న వాదన ఉంది.

ఆటల్లేక ఆరోగ్య సమస్యలు

జిల్లాలో వివిధ రంగాల పాఠశాలల్లో సుమారు ఎనిమిది లక్షల మంది పదోతరగతి లోపు విద్యార్థులున్నారు. ఆటలకు దూరంగా ఉంటున్న కారణంగా వారిలో అధిక శాతం మంది రక్త హీనత, ఊబకాయం, ఊపిరితిత్తులు, చర్మ వ్యాధులతో బాధపడుతున్నట్టు పాఠశాలల్లో చేసిన వైద్య పరీక్షల్లో తేలింది. మరోవైపు మార్కులు, ర్యాంకులపై వ్యామోహాన్ని పెంచే ప్రైవేటు విద్యా సంస్థల్లో ఆటలాడటమంటే చదువుల్లో పాడైపోవడమన్న భావనను కలిగిస్తుడటం పరిపాటిగా మారింది.

క్రీడా పరికరాల కొనుగోలు భారం

ప్రభుత్వ పరంగా పాఠశాలలకు క్రీడా పరికరాలు ఆశించిన స్థాయిలో సమకూరడం లేదు. ఆట పరికరాలు కొనుగోలుకు ప్రత్యేకమైన బడ్జెట్ అంటూ ఏమీ లేదు. సాధారణంగా ఏడాదికోసారి ఆరో తరగతి విద్యార్థుల నుంచి రూ.10, ఏడోతరగతి రూ.11, ఎనిమిదో తరగతి రూ.12, తొమ్మిదోతరగతి రూ. 13, పదోతరగతి విద్యార్థుల నుంచి రూ.14 వసూలు చేస్తున్నారు. 200 మంది ఉన్న పాఠశాలకు ఇలా చేయడం వల్ల కేవలం రూ.రెండు నుంచి మూడు వేలు మాత్రమే సమకూరుతుంది. పాఠశాలకు ఆర్ఎంఎస్ గ్రాంటు వచ్చినప్పుడు పరికరాలను కొనుగోలుకు ప్రాధాన్యమిస్తున్నా తగిన స్థాయిలో సమకూరడంలేదు. వాలీబాల్‌లో నలుగురికి కనీసం ఒక బాల్ ఉండాలి. సుమారు 200 మంది విద్యార్థులున్న పాఠశాలకు ఐదారు బంతులుండాలి. ఒక్కో హాకీ స్టిక్ రూ.300, బాల్ బ్యాట్మింటన్ బ్యాట్ రూ.200, వాలీబాల్ రూ.650, చెస్ ఆపరేటింగ్ క్లాక్ రూ.మూడువేలు, చెస్‌బోర్డు రూ.250 ధర పలుకుతున్నాయి. లాంగ్ జంప్‌పిట్స్ ఏర్పాటు మరింత ఖర్చుతో కూడుకున్నది. ఇవన్నీ సమకూర్చుకోవడం పాఠశాలలకు భారంగా మారింది.

పోటీల నిర్వహణ నామమాత్రమే.

సాధారణంగా ఏటా నవంబర్, డిసెంబర్‌లలో గ్రిగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇవి కాకుండా ఏడాదికోసారి పాఠశాల విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలను నిర్వహిస్తున్నారు. జోనల్ స్థాయి పోటీలకు సుమారు రూ.లక్ష ఖర్చవుతుండగా ప్రభుత్వం నుంచి రూ.10–15 వేలు మాత్రమే మంజూరవుతోంది. దీంతో పోటీల నిర్వహణ కోసం పాఠశాల సిబ్బంది దాతల కోసం పరుగులు తీయడం పరిపాటిగా మారింది.

సదుపాయాలు లేవు



టేకిలో నిర్వహించిన బాలికల గ్రిగ్ పోటీల్లో బాల్‌బ్యాడ్మింటన్ ఆడాను. ఆ గ్రిగ్ పోటీల నిర్వహణ అనేక మందికి ఉత్సాహాన్నిచ్చింది. కాలేరు పాఠశాల మైదానాన్ని పదేళ్లుగా మెరుగుపర్చింది లేదు. సరైన సదుపాయాలు, పరికరాలు లేక ముందుకు వెళ్లలేకపోతున్నాం.

– జె.మాధురి, కాలేరు, పదోతరగతి విద్యార్థి

విద్యార్థుల్లో ఉత్సాహానికి కొదువలేదు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఆటలపై ఆసక్తి మెండుగా ఉంది. వనరులను సమకూర్చుకుని వారు ఆటల్లో పాల్గొనేలా కృషి చేస్తున్నాం. తల్లిదండ్రులు వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వాల్సి ఉంది.



– దాసరి నారాయణరావు, పీఈటీ, కాలేరు హైస్కూల్

బీసీల రిజర్వేషన్లకు ఎసరు పెడుతున్న చంద్రబాబు

- విద్య, ఉద్యోగాల్లో కోత
- బీసీ జేఏసీ కన్వీనర్ సూర్యనారాయణరావు

అల్లవరం (అమలాపురం):

బీసీలకు రాజ్యాంగం కేటాయించిన రిజర్వేషన్లను ఓటు రాజకీయంతో కాపులకు ఇచ్చేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని బీసీ జేఏసీ కన్వీనర్ కుడుపూడి సూర్యనారాయణరావు అన్నారు. బీసీలపై చంద్రబాబు వక్ర బుద్ధిని తిప్పికొంటేందుకు ఐక్యంగా పోరాటానికి సిద్ధపడాలని సోమవారం దేవగుప్తంలో ఆయన పిలుపు నిచ్చారు. మంజునాథ కమిషన్ ముందు కాపులను బీసీలుగా గుర్తిస్తే విద్య, ఉద్యోగాల్లో వెనకబడిన కులాలకు తీవ్ర నష్టం జరుగుతుందని కమిషన్‌కు వివరించినా బీసీల విన్నపాలు నీటిమాటలుగా మారాయన్నారు. రిజర్వేషన్లు అమలైతే ఏమాత్రం ముద్రగడ ప్రభావం లేకుండా చేసేలా కార్యచరణ చేపట్టారన్నారు. దేశవ్యాప్తంగా నేషనల్ బీసీ కమిషన్ ద్వారా ఏటా 60 వేల కొత్త ఉద్యోగాలు బీసీలకు వర్తిస్తున్నాయి. కాపులను బీసీలుగా గుర్తిస్తే కేంద్రం ఇచ్చే కొత్త ఉద్యోగాల్లో 75 శాతం ఉద్యోగాలను కాపులు ఎగరేసుకునిపోతారని యుగ్నోరెన్స్ లా బట్టబయలు చేసిందన్నారు. నేషనల్ బీసీ కమిషన్‌లో పొందుపరిచినా విధంగా రోస్టర్ పద్ధతిలో బీసీలకు ఉద్యోగాలు అంద డం లేదన్నారు. త్వరలో చేపట్టబోయే చలో అమరావతి యాత్రకు బీసీలు లక్షలాదిగా తరలిరావాలన్నారు. బీసీలు ఐక్యంగా పోరాడితే విద్య, ఉద్యోగాల్లో తమ వాటాని దక్కించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో బీసీ నాయకులు కుడుపూడి అప్పారావు, కుడుపూడి సూర్యప్రకాశరావు, బైరిశెట్టి నాగేశ్వరరావు, పెచ్చెటి ప్రసాద్, కట్టా వెంకటేశ్వరరావు, మానేపల్లి రాజు, గండమేను వీరన్న తదితరులు పాల్గొన్నారు.

30న నన్నయలో ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం) : ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఈనెల 30న ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ నిర్వహించనున్నామని ఉపకులపతి ఆచార్య ఎం. ముత్యాలునాయుడు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం తొమ్మిది గంటలకు విద్యార్థుల ఎంపిక జరుగుతుందన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలలకు చెందిన ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు 160 నుంచి 175 సెంటీమీటర్లు, విద్యార్థినులు 150 నుంచి 165 సెంటీమీటర్ల ఎత్తు ఉండాలని ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్. కిరణ్‌చంద్ర తెలిపారు. పదినిమిషాల్లో ఒకటిన్నర కి.మీ. పరుగు పెట్టాలన్నారు. మార్చ్ ఫాస్ట్ 20 నిమిషాలు ఉంటుందన్నారు. పాల్గొని విద్యార్థులకు హిందీ, ఇంగ్లిష్‌లలో ప్రావీణ్యంతోపాటు కళానైపుణ్యం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ అధికారులుగా ఆర్.గోకుల్‌కృష్ణన్, డాక్టర్ పి.రామచంద్రరావు, డాక్టర్ పీవీ కృష్ణారావు వ్యవహరిస్తారన్నారు.

పర్యాటకరంగం అభివృద్ధితోనే దేశప్రగతి

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం) :

'స్థిర, సామాజిక ఆర్థికాభివృద్ధిలో ప్రకృతి సిద్ధ పర్యాటకరంగం' అనే అంశం పై ఈ నెల 23, 25 తేదీల్లో ఇండోనేషియాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆదికవి నన్నయ యూనివర్సిటీ అకడమిక్ డీన్ ఆచార్య ఎస్.టేకి పాల్గొని, పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం ఆయన విలేకరులకు వెల్లడించారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే.. ''ప్రపంచాభివృద్ధికి సంబంధించిన అంశాల్లో స్థిర, సామాజిక ఆర్థికాభివృద్ధి ముఖ్యమైన అంశం. పర్యాటకరంగం అభివృద్ధి ద్వారా ఆదివాసీల జీవన ప్రమాణాలను మెరుగుపరచవచ్చు. దీనిలో భాగంగా మారేడుమిల్లిలో ప్రకృతి సిద్ధ పర్యాటక ప్రాజెక్టు(వనవిహారి)ను స్థానిక ఆదివాసీలు, అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దీని ద్వారా వచ్చే ఆదాయంతోపాటు ఆదివాసీలు అడవులలో లభ్యమయ్యే లఘు, అటవీ వస్తువుల(ఉసిరి, చింతపండు, కరక్కాయ, సేకరణ కుంకుడు, తేనే, కాఫీ, కొండచీపుర్లు మున్నగు) ద్వారా ఆదాయాన్ని పెంపొందించుకోవడంతోపాటు సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చుకోవచ్చు''. అని తాను సమర్పించిన పరిశోధన పత్రంలో పేర్కొన్నారు.



అంతర్జాతీయ సదస్సులో పరిశోధన పత్రాన్ని ప్రెజెంట్ చేస్తున్న నన్నయ డీన్ ఆచార్య ఎస్.టేకి

చల్లారని దివీస్ కార్చిచ్చు

• 'దివీస్' వ్యతిరేక ఉద్యమానికి ఏడాది పూర్తి • గరళం చిమ్మే పరిశ్రమపై కోన ప్రజల పోరాటానికి 'సాక్షి'గా ప్రజలకు చేటు తెచ్చే పరిశ్రమను పారదోలుతామని జగన్ మోహన్‌రెడ్డి హామీ • అండగా నిలిచిన ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా

కల్మషం లేని ఆ అమాయక ప్రజలపై గరళాన్ని చిమ్మే కాలుష్య కారక దివీస్ పరిశ్రమ కుంపటిని పెట్టేందుకు ప్రభుత్వం యోచించడంతో ఆగ్రహించిన ఆ ప్రజలు సముద్ర కెరటంలా ఎగసిపడి ఉద్యమించారు. రెక్కాడితేగానీ డొక్కాడని వారంతా ఉద్యమం కోసం పొట్టను సైతం పస్తులుంచి పోరాటమే ఊపిరిగా తీసుకుని దివీస్ పరిశ్రమ స్థాపనను వ్యతిరేకిస్తూ ఎన్నో అక్రమ కేసులు, పోలీసుల లాఠీదెబ్బలను కూడా లెక్క చేయక ప్రాణాలను సైతం అర్పించేందుకు సిద్ధమై పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. కోన ప్రాంతంలో దివీస్‌కు వ్యతిరేకంగా బాధిత గ్రామాల ప్రజలు ఉద్యమించి నేటికి ఏడాది కావస్తుంది. కోన ప్రజల ఉద్యమానికి ప్రజల పక్షాన 'సాక్షి' అక్షర పోరాటం సంధించింది. అనేక పర్యాయాలు ప్రజలపై జరుగుతున్న అన్యాయాలను, అక్రమ కేసులను, పోలీసుల దౌర్జన్యాలను ఇతర ఉద్యమ సంఘటనలను కళ్లకు కట్టినట్టు ప్రజానీకానికి తెలియజేసింది.

-తొండంగి (తుని)



పంపాదిపేట వద్ద పోలీసుల వాహనాన్ని అడ్డగించిన ప్రజలు(ఫైల్)



దానవాయిపేటలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి (ఫైల్)



పంపాదిపేటలో దివీస్ బాధిత గ్రామాల ప్రజల ఆహ్వానం మేరకు హాజరై మాట్లాడుతున్న తుని ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా (ఫైల్)

తీరప్రాంతం తొండంగి మండలం దానవాయిపేట పంచాయతీలో ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా దివీస్ పరిశ్రమకు 2016 మే నెలలో కేటాయించిన 505 ఎకరాల భూములకు నోటిఫికేషన్ ప్రకటించింది. దానవాయిపేట పంచాయతీ ఒంటిమామిడి వద్ద పలు సర్వే నంబర్లలో 505 ఎకరాల దివీస్ పరిశ్రమ స్థాపనకు అవసరమైన భూ మిని ఏపీ ఐఐసీ ద్వారా కేటాయించింది. తీరప్రాంతంలో దాదా పుగా రెండు వేల ఎకరాలకు పైగా కోన ఫారెస్ట్ భూములు ఉన్నాయి. వీటిలో గతంలో ప్రభుత్వం సరుగుడు, జీడిమామిడి సాగు చేసుకునేందుకు రైతులుకు డిపట్టాలను ఇచ్చింది. కొంత మంది రైతులు ఆ భూములను సాగు చేసుకుంటున్నారు. మరికొందరు కౌలుకు ఇవ్వ డం, అమ్ముకోవడం చేశారు. ఈ భూ ముల్లో 505 ఎకరాల భూమిని దివీస్ లే బొరేటరీస్ పరిశ్రమ స్థాపనకు ప్రభుత్వం కేటాయించింది. క్రమంగా ఈభూమిని సు మారుగా 670 ఎకరాలకు పెంచింది.

ప్రజాభిప్రాయ సేకరణలో వ్యతిరేకత

ఈ నేపథ్యంలో జూన్ 22న పంపాదిపేట సమీపంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించింది. ఈ అభిప్రాయ సేకరణలలో బాధిత గ్రామాలు దానవాయిపేట పంచాయతీ తాటియాకులపాలెం, ఒంటిమామిడి, కోదాడ పంచాయతీ పంపాదిపేట, కొత్తపాకలు గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు.

అప్పనంగా భూములు కొట్టేసేందుకు యత్నం

జిరాయితీ భూముల మాదిరిగా అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయిస్తే వాటికి కూడా పరిహారం వాస్తవ ధరలను ఆధారం 2013లో భూసేకరణ చట్టం ప్రకారం నాలుగు రెట్లు ఇవ్వాలని చట్టం చెబుతోంది. దీనిప్రకారం ప్రస్తుతం ఎకరా భూమి ధర బహిరంగ మార్కెట్లో రూ.35 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు పలుకుతుంది. ప్రభుత్వం తీరప్రాంతంలో సెజ్ పేరుతో తొండంగి, యు.కొత్తపల్లి మండలాల్లోని దాదాపుగా పదివేల ఎకరాలను సేకరించింది. ఈ భూముల్లో పరిశ్రమ స్థాపించకుండా కొత్తపాకల గ్రామంలో భూములను కేటాయించడంపై రైతులు వ్యతిరేకిస్తున్నారు. భూములు కొనాలంటే ఎకరాకు రూ.50 లక్షలు చొప్పున సుమారు రూ.250 కోట్లు భూములకు వెచ్చించాలి. కోన భూములైతే ఎకరాకు రూ.5 లక్షలు చొప్పున రూ.25 కోట్లకే సొంతం చేసుకోవచ్చని ప్రయత్నిస్తున్నారు.

రైతులకు పరిహారం రూ.ఐదు లక్షలే...

దివీస్‌కు కేటాయించిన భూములకు సంబంధించి ప్రభుత్వం ఎకరాకు రూ.3 లక్షల పరిహారం ప్రకటించగా పరిశ్రమ యాజమాన్యం మరో రూ.రెండు లక్షలు కలిపి రూ.5 లక్షలు రైతులకు పరిహారంగా ఇస్తున్నారు. కోన తీరప్రాంతంలో జీడిమామిడి, మామిడి, సరుగుడు తోటలు సాగు చేసుకునే ఇసుక నేల కలిగిన భూములు రాష్ట్ర విభజన తర్వాత డిమాండ్ ఏర్పడింది. గతంలో ఎకరా రెండు మూడు లక్షలు ఉన్న భూములు మార్కెట్లో ప్రస్తుతం రూ. 30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు పలుకుతున్నాయి. విలువైన భూమిని రూ. ఐదు లక్షలకే కేటాయించి సాగు చేసుకుంటున్న భూముల నుంచి లాక్కోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తంచేశారు.

తీరంలో హేచరీల మనుగడ ప్రశ్నార్థకమే..

తొండంగి మండలంలోని అద్దరిపేట నుంచి కొత్త చోడిపల్లిపేట వరకూ సుమారు17 కిలోమీటర్లు సముద్ర తీరప్రాంతం ఉంది. తీరప్రాంతలో ఉన్న హేచరీలకు ప్రధానమైన వనరు సముద్ర ఉప్పునీరు. తీరంలో ఔషధ కంపెనీ స్థాపిస్తే ఆ పరిశ్రమ నుంచి విడుదలయ్యే వ్యర్థాల వల్ల సముద్రంలో నీరు కలుషితమైరొయ్య పిల్లల ఉత్పత్తిపై ప్రభావం పడుతుందని హేచరీల యజమానులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నిత్యం హేచరీల్లో రొయ్య పిల్లల ఉత్పత్తి ద్వారా రూ.కోట్లలో టర్నోవర్ జరుగుతోంది. కోన తీరప్రాంతంలో అద్దరిపేట నుంచి కొత్తచోడిపల్లిపేట వరకూ సుమారు 19 కిలోమీటర్లు పొడవునా సుమారు 250 హేచరీలు ఉన్నాయి. అన్ని హేచరీల్లో సుమారు పాతిక వేల మంది జోవనోపాధి పొందుతున్నారు. ఆగస్టు 4న తాటియాకులపాలెంలో బాధిత గ్రామాల ప్రజలు నిర్వహించిన బహిరంగ సభతో జనం ఉద్యమకోసం ఏకమయ్యారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజాను బాధిత గ్రామాలకు చెందిన ప్రజలు తమ పోరాటానికి మద్దతుపలకాలని అభ్యర్థించారు. నవంబర్ 3న సీపీఎం ఇతర వామపక్షాల ఆధ్వర్యంలో మరో సారి బహిరంగసభను నిర్వహించేందుకు ప్రయత్నించగా నాయకులతోపాటు బాధిత గ్రామాల ప్రజలను పోలీసులు అరెస్టులు చేశారు. హైకోర్టు నుంచి రైతులు పొందిన స్టేటస్కో, ఇతర కేసులు నడుస్తున్నాయి. కొంతకాలంగా కోనతీరప్రాంతంగ్రామాలు ప్రశాంతంగా ఉన్నాయి.

బాధితులకు అండగా నిలిచిన జగన్ మోహన్‌రెడ్డి

తీరప్రాంత ప్రజల మనుగడ ప్రశ్నార్థకమయ్యే విధంగా ఏర్పాటుకాబోతున్న దివీస్ ల్యాబోరేటరీస్ పరిశ్రమకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి మద్దతుగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అప్పట్లో దానవాయిపేటలో బహిరంగా సభ నిర్వహించారు. అండగా నిలిచిన జగన్ మోహన్‌రెడ్డికి బాధిత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో బాధిత గ్రామాల ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రజలకు చేటు చేసే పరిశ్రమలను తాము పోత్సహించబోమని, కచ్చితంగా దివీస్‌ను తరలించే వరకూ తాము ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దివీస్ ప్రభావిత గ్రామాల ప్రజల కోరిక మేరకు 2016 ఆగస్టు 28న పంపాదిపేటలో రామాలయం వద్ద ప్రజలతో ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా మాట్లాడారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా కోన ప్రజల జీవనపోరాటానికి వెన్నుదన్నుగా ఉంటానని హామీ ఇచ్చారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల కన్నెర్ర



ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

సీతమ్మధార(విశాఖ ఉత్తర) : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు కన్నెర్ర చేశారు. ఎన్నికల హామీని నెరవేర్చకపోవడంపై మండిపడ్డారు. తమకు ఇచ్చిన వాగ్దానం మేరకు తక్షణమే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ మేరకు సోమవారం మద్దిలపాలెం కళాభారతిలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సభకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి సుమారు 1200 మంది కార్మికులు తరలివచ్చారు. సభ అనంతరం వీరంతా ర్యాలీగా తరలివెళ్లి సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ ప్రధాన కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర చైర్మన్ పి.కాశీమధుబాబు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు నిత్యం శ్రమించి సంస్థ అభివృద్ధికి దోహదపడుతుంటే యాజమాన్యం మాత్రం వారిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు హామీని గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలో కాంట్రాక్టు కార్మికుల్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించిందని చెప్పారు. సంస్థలో 25 వేల మంది కార్మికులు పనిచేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏపీ విద్యుత్ శాఖ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడో పార్టీ ఒప్పందం వ్యవస్థను రద్దు చేసి సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సంస్థ అధికారులు శేషకుమార్, చంద్రశేఖర్ కార్మికులతో చర్చించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో బీసీ సంఘం అధ్యక్షుడు జె.కృష్ణమూర్తి, వివిధ పర్మినెంట్ ట్రేడ్ యూనియన్ నాయకులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

తెలుగు వెలుగుకు ఇలా చేద్దాం..



తెలుగురక్షణ వేదిక జాతీయ అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ చేతుల మీదుగా సత్కారం అందుకుంటున్న విస్సు మాస్టారు

రామచంద్రపురం రూరల్ : వృత్తిపరంగా ఆంగ్ల ఉపాధ్యాయుడు అయినప్పటికీ ప్రవృత్తి పరంగా తెలుగు సాహిత్య వేత్త.. రామచంద్రపురం మండలం నరసాపురపుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అరవ విస్సు. విస్సు మాస్టారుగా పేరు పొందిన ఈయన రచించిన 150కి పైగా కథలు, 60కి పైగా కవితలు వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. మాస్టారి కవితలు, మాస్టారి కథలు పేరుతో ఈయన రచించిన రచనలు ఉపాధ్యాయ వృత్తి విశిష్టతను ఎలుగెత్తి చాటాయి. దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి మొదలుకొని 150 మందికి పైగా ప్రముఖులకు ఈయన సన్మాన పత్రాలను రచించారు. 300కి పైగా సభలలో తన వాఖ్యానంతో సభికులను అలరించారు. కృష్ణా పుష్కరాల సందర్భంగా తెలుగు రక్షణ వేదిక జాతీయ అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ చేతుల మీదుగా సన్మానం, శ్రీశ్రీ కళావేదిక ద్వారా సాహితీ రత్న బిరుదు, ప్రముఖ సినీ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్‌తో 'పద ప్రయోగం, టైమింగ్, భాషపై పట్టు అద్భుతంగా ఉం'దన్న ప్రశంసలను పొందారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు భాషను బతికించుకోవడానికి ఏం చేయాలనేది ఆయన మాటల్లో..

తెలుగు సాహిత్యంపై విద్యార్థులకు మక్కువ కలగాలంటే..


తెలుగు భాషను బోధించేటప్పుడు ఆసిక్తి కలిగేలా బోధించడంతో పాటు సందర్భాన్ని బట్టి మినీ కవితలను, పిట్ట కథల వంటివి చెబితే విద్యార్థులలో తెలుగు సాహిత్యంపై మక్కువ ఏర్పడుతుంది. గత కాలంలో తాతయ్యలు, అమ్మమ్మ, నానమ్మలు తాము చదువుకోనప్పటికీ తెలుగు భాషలో వారికి గల అభిలాషతో ఇతరుల ద్వారా విని వాటిని వారి మనుమలు, మనుమరాండ్రకు చెబుతూ తెలుగు సంస్కృతిని ఆస్తిగా తదుపరి తరాలకు అందించేవారు. ఆ వారసత్వాన్ని నేటి తల్లిదండ్రులు కూడా అలవర్చుకోవాలి.

తెలుగును విరివిగా వినియోగించాలి..

నేటి శాస్త్ర, సాంకేతిక రంగాలలో వచ్చిన మార్పులు తెలుగు భాషకు దోహదపడుతున్నాయి. ఒక విషయానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని అంతర్జాలం ద్వారా తెలుసుకునే అవకాశం ఉంది. అయితే దీనిని సరిగా వినియోగించకపోతే చెడు ఫలితాలు కలిగే అవకాశం కూడా ఉంది. తెలుగును ఎప్పటికీ సజీవంగా ఉంచాలంటే తల్లిదండ్రులు, పిల్లలు తెలుగు భాషను విరివిగా ఉపయోగించాలి. తెలుగు వారు ఎక్కడ కనిపించినా తెలుగులోనే మాట్లాడుకోవాలి.

గురువులపైనా గురుతర బాధ్యత

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాహిత్యంలో వచ్చే మార్పులను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఆయా అంశాలపై విద్యార్థులకు పాఠం ద్వారా బోధిస్తూ వారు తెలుగులో రచనలు చేసే స్థాయికి ఎదిగేలా కృషి చేయాలి.



అమ్మభాషే అంతరంగానికి తల్లివేరు

చెట్టు బలంగా ఎదిగి, పుష్పించి, ఫలించాలంటే తల్లి వేరే మూలం. ఓ జాతి లేదా మనిషి సమగ్రంగా వికసించాలంటే తల్లి భాషే మూలం. ఓ మనిషి అనేక భాషల్ని నేర్చుకుని అలవోకగా మాట్లాడవచ్చు. ఆ భాషల్లో ప్రతిభావంతంగా రచనలూ చేయవచ్చు. అయితే.. మాలలో ఎన్నిజాతుల సుమాలున్నా.. వాటన్నింటికీ ఆధారంగా ఒ దారం ఉన్నట్టే.. ఆ మనిషి ఆలోచనల అంతస్సారంగా మాతృభాషే ఉంటుంది. ఓ శిశువు వ్యక్తిగా ఎదిగాక.. సొంత ప్ర త్నంతో శారీరకంగా, మానసికంగా ఎన్నో విలక్షణతలను సంతరించుకోవచ్చు. వాటి ద్వారా ఘనతనో, గుర్తింపునో వచ్చు. అయితే.. రక్తంలో, మాంసంలో, ఎముకల్లో, ముఖకవళికల్లో చెక్కుచెదరని తల్లిదండ్రుల జన్యు అంశల్లాగే.. త రంగంతో అవినాభావంగా ఉండి తీరుతుంది. ప్రపంచంలో వేలభాషలున్నాయి. ప్రతి భాషా ఓ మానవ సమూహాని జాతి బిడ్డల తొలి పలుకుకు బీజమే. ఆరు ఖండాల్లోని మానవ సమూహాలూ.. సరుకులనూ, సంస్కృతినే కాదు.. భా చ్చుకున్నాయన్నది చరిత్ర చాటే సత్యం. అలాంటి ఆదానప్రదానాలతో ప్రతి భాషా పరిపుష్టం కావడం కోరుకోదగింది దురదృష్టవశాత్తు..బలవంతుని ముందు తలదించుకునే దుర్బలుల్లా.. ప్రపంచీకరణ ప్రభావంతో వందలాది భాషలు నిష్క్రమిస్తున్నాయన్నది ఓ చేదు నిజం. ఆ స్థాయి ముప్పు లేదు గానీ.. ప్రపంచీకరణ నీడ మన తల్లి భాష తెలుగునూ గ్ర లో ఉందన్నది యథార్థం. నేడు తెలుగు భాషా దినోత్సవం. ఆ సందర్భంగా మన మాతృభాష స్థితిగతులను వివరించ

తెలుగు తీపిని చవి చూద్దా

తల్లిని అమ్మా అం

ఇంగ్లిష్ ధాటికి తెలుగు ఉక్కిరిబిక్కిరి ⇒ మాతృభాషపై ప్రపంచీకరణ ప్రభావం ⇒ తెలుగు వికాసం పట్టని ప్రభుత్వం ⇒

కపిలేశ్వరపురం(మండపేట) :

'చేయెత్తి జైకొట్టు తెలుగోడా.. గతమెంతో ఘనకీర్తి కలవోడా..' అంటూ ఓ కవి తెలుగువాడి గొప్పతనాన్ని కీర్తించారు. ప్రస్తుతం పరిస్థితి మారింది. అమ్మను 'మామ్', నాన్నను 'డాడ్' అని పిలిచే రోజులివి. అమ్మతనాన్ని మాతృభాషలో 'అమ్మ' అనే పిలుపులోనే తెలుగుభాష గొప్పదనాన్ని చూడగలం. 'మామ్'అనే పిలుపు కేవలం ఆకర్షణకు మాత్రమే సరి. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాష గొప్పతనం, ప్రపంచీకరణ పరిస్థితుల్లో ఔన్నత్యాన్ని కోల్పోతున్న వైనంపై ఈ కథనం..

విద్యా సంస్థల్లోనే తగ్గుతున్న ప్రాధాన్యం

ప్రపంచాన్ని శాసిస్తున్న ఇంగ్లిషు ధాటికి ఉక్కిరిబిక్కిరవుతున్న తెలుగు భాషకు కొత్త ఉత్తేజాన్నివ్వాల్సిన విద్యా సంస్థల్లోనే తెలుగు ప్రాధాన్యాన్ని తగ్గిస్తుండటం విచారకరం. వెయ్యి సంవత్సరాలకు పైబడి చరిత్రగల తెలుగు భాషను మాట్లాడటం విద్యార్థుల చేతకానితనంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో పరిగణిస్తున్నారు.నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, మాతృభాషలో విద్యా బోధన లేకపోవడమూ విద్యార్థులను ఒత్తిడికి లోను చేస్తోంది.

సాహితీఝరి.. తూర్పు గోదావరి..

భాషకు మూలస్తంభాలు కవితలు, కథానికలు, పద్యం, గద్యం, గేయం రచనలు. పలు సామాజిక అంశాలపై తమదైన శైలిలో స్పందిస్తూ జిల్లాకు చెందిన



కందుకూరి వీరేశలింగం, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, దేవులపల్లి కృష్ణశాస్త్రి, అద్దేపల్లి రామ్మోహనరావు, ఆవంత్స సోమసుందర్ వంటి దిగ్గజాలు తమ రచనలతో తెలుగుభాష ఔన్నత్యాన్ని చాటారు. కొత్తతరంలోనూ పలువురు వివిధ ప్రక్రియల్లో ప్రతిభావ్యుత్పన్నతలను చాటుతూ తెలుగుసాహితీ స్రవంతిని తూర్పు పాయలుగా సుసంపన్నం చేస్తున్నారు.

ప్రమాదకరంగా రాష్ట్ర ప్రభుత్వ ధోరణి

సీఎం చంద్రబాబు ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలలన్నింటిలోనూ తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా రద్దు చేస్తూ జీఓ ఎంఎస్ నం. 14ను జారీ చేసింది. మాతృభాషా రక్షణ కోసం గతంలో తీసుకువచ్చిన జీఓ : 86కు పూర్తి విరుద్ధంగా ఈ జీఓ ఉందని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనలు సైతం చేశాయి. ప్రభుత్వ ధోరణి ప్రమాదకరంగా ఉందని ప్రజాసంఘాలు సైతం నెత్తీనోరూ బాదుకున్నాయి.

పెరిగిన వస్తు వినియోగమూ ఓ కారణం

తెలుగుభాష వినియోగం ప్రమాదంలో పడటానికి పెరిగిన వస్తు వినియోగమూ ఓ కారణంగా చెప్పొచ్చు. మానవ జీవితంలోకి ప్రవేశించిన సెల్‌ఫోన్ వినియోగదారునికి నేర్పిన మాటలు అన్నీ ఇన్నీ కాదు. జీవితకాలంలో బడిలో కాలుపెట్టని సెల్‌ఫోన్ వినియోగదారుడు కూడా అనివార్య పరిస్థితుల్లో మొబైల్, సెల్, ఫోన్, బ్యాటరీ, స్క్రీన్, రిపేర్, సౌండ్, ఇయర్ ఫోన్స్, మిస్డ్‌కాల్, మెసేజ్, రీచార్జ్, ఆఫర్ లాంటి అనేక ఇంగ్లిషు మాటలను అవలీలగా మాట్లాడేస్తున్నాడు. దేశంలోకి దిగుమతులు తగ్గించి ఎగుమతులను ప్రోత్సహించే మార్కెట్ ఎత్తుగడలు వేస్తున్న చైనాలో వారి సొంత భాష 'చైనీస్'ను చెక్కు చెదరకుండా కాపాడుకుంటున్నారని మనం గమనించాలి.

విదేశీ భాషపై మోజు తగ్గించుకోవాల్సిందే..

గతానికి భిన్నంగా నేటి జనం నడుచుకుంటున్నారన్నది వాస్తవం. అయితే అది తిరోగమనమా, పురోగమనమా అన్న సందేహం కలుగుతుంది. 'ఆముక్తమాల్యద'లో శ్రీకృష్ణ దేవరాయలు 'దేశ భాషలందు తెలుగు లెస్స' అన్నారు.

నన్నయ మొదలు నేటి ఆధునిక కవుల వరకూ తెలుగు భాషను కొనియా

ఒ
నేటి

'పోకిరి, జులాయి
లాంటి ఒకప్పటి తి
లకు పేర్లుగా పెడుతు
హీరోను అనుకరించే
ర్థులు, యువత పక్క
కళా ప్రదర్శనల్లో ప
ప్రమాదకరం కా
-షిరిడిసాయి
లు,

తె
ఖు

చక్కటి తెలుగు
మానవ జీవన విధ
ఆవిష్కరిస్తాయి. కా
సినీపాటల్లో ఇంగ్లిష
న్నాయి. కుప్పిగంత
రిస్తున్న కాలం కా
పెడధోరణి పడ
-సురేష్, ప్ర

అక్షరాన్ని అవనికి దించిన 'గిడుగు'

బిక్కవోలు (అనపర్తి) : అక్షరం ఆకాశంలో విహరిస్తున్నపుడు, కావ్యాలు సామాన్యుల నోటికి అందనంత దూరంలో ఉన్నప్పుడు, వచనాలు వినడానికి కూడా అవకాశం లేనప్పుడు.. ఓ అక్షర సైనికుడు ఉదయించాడు. సామాన్యుడి కోసం రచన అన్న సూత్రాన్ని ప్రవేశపెట్టాడు. తెలుగుజాతి గొప్పదనాన్ని ఖండాతరాలకు చాటి చెప్పిన ఆ సైనికుడే గిడుగు రామ్మూర్తి పంతులు. ఆయన జయంతి రోజైన నేడు తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకొంటున్నాం. ఆ సందర్భంగా తెలుగు వికాసానికి కొందరు చేస్తున్న సూచనలు ఇలా ఉన్నాయి.



గిడుగు రామ్మూర్తి



తెలుగులో చేవ్రాలు నామోషీ కారాదు..

వ్యవహారిక భాష అమలు పూర్తిస్థాయిలో జరగాలి. తెలుగులో సంతకాలు చేయడం చిన్నతనంగా భావించకూడదు.

– జె.వి.రామారావు, తెలుగుభాష అభిమాన సంఘం అధ్యక్షుడు, అనపర్తి



చైతన్యపరిచేది వ్యావహారిక భాషే

ప్రజల్ని చైతన్య పరచాలన్నా, సంస్కారవంతమైన సమాజం ఏర్పడాలన్నా వ్యవహారిక భాష చాలా అవసరం. ఇంకా కొన్ని చోట్ల వ్యవహారిక భాష పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు.

– పడాల వెంకటరెడ్డి, కవి, పందలపాక



ం..

ందాం..

ముఖ్యమంత్రి మాట నీటిమూటేనా!

- నెరవేరని పుష్కర సమయపు హామీ
- అంపశయ్యపై బొమ్మూరు సాహిత్య పీఠం



ఎస్‌కేవీటీ కళాశాలలో ఇదీ వరస.. (అంతరచిత్రం) శతాధిక వసంతాల ప్రభుత్వ అటానమస్ కళాశాలలోని బోర్డు

రాజమహేంద్రవరం కల్చరల్ : 'తెలుగదేలయన్న.. దేశభాషలందు తెలుగు లెస్స' 16వ శతాబ్దానికి చెందిన శ్రీకృష్ణదేవరాయలు ఏనాడో తెలుగుభాష ఔన్నత్యాన్ని ప్రకటించాడు. ప్రస్తుత పాలకులు మాత్రం దేశభాషలందు తెలుగు 'లెస్' అని నిర్ద్వంద్వంగా చెబుతున్నారు. ప్రాథమిక స్థాయి నుంచి తెలుగుభాషను దూరం చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. మంగళవారం తెలుగుభాషాదినోత్సవం. వ్యావహారిక భాషోద్యమానికి ఎనలేని సేవలందించిన గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగుభాషాదినోత్సవంగా పాటిస్తున్నారు.

గత పుష్కరాల సమయంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి రాజమహేంద్రవరాన్ని ప్రధాన కేంద్రం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ నిజం కావడానికి మరో పుష్కరం వరకు ఎదురుచూడవలసి రావచ్చును. ఎనిమిది జిల్లాల మహిళలకు సంస్కృతాంధ్రాలు నేర్పుతున్న ఏకైక ఓరియంటల్ కళాశాల గోదావరి గట్టున ఉన్న ఆంధ్ర యువతీ సంస్కృత కళాశాలకు ఎయిడెడ్ హోదా కల్పించమని ఎందరు విజ్ఞాపనలు పంపినా అవి బుట్టదాఖలు అవుతున్నాయి. బొమ్మూరులోని తెలుగు సాహిత్యపీఠం అంపశయ్యమీద ఉంది. తెలుగుభాషావికాసానికి నిరంతరం కృషి చేస్తున్న కళాగౌతమి, నన్నయ వాఙ్మయ వేదిక, సాహితీగౌతమి, సాహిత్యగౌతమి వంటి సంస్థలకు వేదిక కరువయింది.

విద్యాసంస్థలలోనూ తెలుగంటే అలుసే

శతాబ్దాలుగా మనుగడ సాగిస్తున్న కందుకూరి వీరేశలింగం ఆస్తిక కళాశాల, రాజ్యలక్ష్మి మహిళా కళాశాల, ప్రభుత్వ అటానమస్ కళాశాలలలో తెలుగు విభాగాలకు ఇంగ్లిష్ బోర్డులు వేలాడుతున్నాయి. ఆయా విభాగాలలో ఎందరో సాహితీవేత్తలు ఉన్నారు. కానీ తెలుగు విభాగాలకు మాత్రం ఇంగ్లిష్ పేర్లు తొలగించి, తెలుగులో పేర్లు రాయిస్తే ఉపకారం చేసినవారవుతారు.

భాషా వికాస కర్షకులు..

అయితే, భాషావికాసానికి లబ్ధప్రతిష్టులయిన పండిత ప్రకాండులతో పాటు సామాన్యులు కూడా తమ వంతు కృషి చేస్తున్నారు. వేరువేరు వృత్తులలో ఉన్నవారు సైతం సాహిత్యాన్ని ప్రేమించి, ఆరాధిస్తున్న వారు ఉన్నారు. భాషాసాహిత్యాల వికాసానికి వీరి కృషిని విస్మరించలేం. వారిపై ఓ విహంగవీక్షణం :

భాస్కరం, పొయె'ట్రీ' స్టాల్



మామిడి భాస్కరరావు సీతంపేట రోడ్డుపై బాబయ్య టీస్టాల్ నడుపుతున్నారు. రంగూన్‌లో జన్మించిన భాస్కరరావు 1964లో నగరానికి వచ్చి, టీస్టాల్ నడుపుతున్నారు. అయిదో తరగతి వరకు చదువుకున్నారు. కవితలు రాసి, స్టాల్‌కు వచ్చిన వారికి వినిపించడం, జెరాక్సు ప్రతులను అందచేయడం ఆయనకో సరదా. ముఖ్యంగా పర్వదినాల్లో, ఆయా పండుగలకు సంబంధించిన కవితలను తప్పనిసరిగా రాసి, శ్రోతలకు వినిపిస్తూంటారు, అందచేస్తూ ఉంటారు.

మహమ్మద్ ఖాదర్‌ఖాన్



పోస్టల్‌శాఖలో ఉద్యోగం చేసి పదవీవిరమణ చేసిన మమ్మద్ ఖాదర్‌ఖాన్ మాతృభాష ఉర్దూ. 'మా తెలుగు తీయనిది– మా నుండి ఎవరూ తీయనిది' అన్న కవితతో పాటు వేలాది కవితలను రచించారు, రచిస్తున్నారు. శ్రీశ్రీ, ఆత్రేయ, ముళ్ళపూడి వెంకటరమణ ఆయన అభిమానకవులు

ఓలేటి రామావతారం



ఆదాయపు పన్నుశాఖలో పనిచేస్తున్న ఓలేటి రామావతారం భాషాభిమాని, సాహిత్యపిపాసి. తెలుగు భాషాభిమానులను ఒక గూటిలోకి చేర్చడానికి శారద గ్రంథాలయం వాట్సప్‌ద్వారా ఆయన ప్రతిరోజూ పోతనామాత్యుని ఆంధ్రభాగవతం పద్యాలు, వాటిలోని వివిధ అంశాలు పోస్ట్ చేస్తున్నారు.

నూజిళ్ళ శ్రీనివాస్



వృత్తిరీత్యా నూజిళ్ళ శ్రీనివాస్ ఇంగ్లిష్ భాషలో లెక్చరర్. ప్రవృత్తిరీత్యా తెలుగుభాషలో గేయకవి. ఇప్పటి వరకు వేలాది కవితలు రాశారు. 'ఆయ్..మేము గోదారోళ్ళమండీ..మా మడుసులు మిన్నండి..మా మనసులు ఎన్నండి..ఉప్పుకారం మాటేమోగాని..ఎటకారం మాకు ఎంతో రుసండీ' అని ఆయన రాసిన పాట పాపులర్ అయింది. తెలుగులో కవితారచన ఈ ఇంగ్లీష్ లెక్చరర్‌కు నిత్యవ్యాసంగం.

జనచేతనతోనే మన తెలుగుకు మంచిరోజులు

కప్పటి తిట్లు
సినిమా పేర్లు
, ఇడియట్, రోగ్'
ట్లును నేడు సినిమా
న్నారు. సినిమాల్లోని
తత్వం వల్ల విద్యా
దారి పడుతున్నారు.
ద వినియోగం
కూడదు.
ు, తెలుగు ఉపాధ్యాయు
మాచర హైస్కూల్



ుగు పాటలను
నీ చేస్తున్నారు
జానపద గీతాలు
ానాన్ని కళ్ళ ముందు
నీ నేటి తెలుగు
ు పదాలు చొరబడుతు
ులకు కోట్లు కుమ్మ
వడంతో యువత
ుతుంది.
జానాట్యమండలి గాయకుడు,
రాజమహేంద్రవరం



...డారు. అంతెందుకు విదేశీయుడైన సీపీ బ్రౌన్ సహితం తెలుగు భాష పట్ల మక్కువ పెంచుకుని భాష సంరక్షణకు విశేష కృషి చేశారు. ఇంగ్లిషు మీడియంలో చదివితేనే ఉద్యోగావకాశాలున్నాయన్న వాదన కూడా తప్పు అని తేలింది. ఇటీవల ఐఏఎస్‌లో మూడో స్థానాన్ని సాధించిన రోణంకి గోపాలకృష్ణ తెలుగుమీడియంలో చదివిన వాడే అన్న విషయాన్ని మరువరాదు. మాతృ భాషలో వెనుకబడుతున్న విద్యార్థులు మొత్తం విద్యలో వెనుకబడుతున్నారని ఇటీవల పరిశోధనలో తేలిన అంశం. అందుకే.. ఇకపై జన్మనిచ్చిన మాతృమూర్తిని ఆప్యాయంగా 'అమ్మా' అందాం. ఆకలేస్తే 'అన్నం' పెట్టమందాం. మాధుర్యం ఒలికే మాతృభాషను పరిరక్షిస్తున్న వారికి కృతజ్ఞత చెబుదాం. మనమంతా మాతృభాష ప్రాణవాయువు వంటిదన్న నిజాన్ని గుర్తించినప్పుడే మన తెలుగు.. నిత్యం వసంతంలా వికసిస్తుంది.



సమావేశంలో మాట్లాడుతున్న పోతుకూచి. చిత్రంలో చింతలపాటి, డాక్టర్ రామారెడ్డి తదితరులు

దిగజారుతున్న భాషా ప్రమాణాలు

'సాహిత్య గౌతమి' వ్యవస్థాపకుడు పోతుకూచి ఆవేదన

రాజమహేంద్రవరం కల్చరల్ : అన్ని వ్యవస్థలలో మాదిరగా పత్రికలలో భాషాప్రమాణాలు దిగజారిపోతున్నాయని సీనియర్ న్యాయవాది సాహిత్యగౌతమి వ్యవస్థాపకుడు పోతుకూచి సూర్యనారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. తొలిసారిగా, నగరంలోని వివిధ సాహితీసంస్థల ఆధ్వర్యంలో సోమవారం కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా డీఎడ్ కళాశాలలో 'తెలుగు భాష–మాధ్యమాల పాత్ర' అనే అంశంపై జరిగిన సదస్సుకు పోతుకూచి అధ్యక్షత వహించారు. దినపత్రికలను లక్షలాదిమంది చదువుతున్నారంటే సరిపోదని, భావవ్యక్తీకరణకు అనువైన భాషను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. సాహితీగౌతమి సంస్థ వ్యవస్థాపకుడు పి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ భాషను బతికిస్తున్నది పత్రికలేనని, అయితే సామాన్యుని స్థాయికి వార్తలను తీసుకువెళ్ళవలసిన బాధ్యత వాటిపైనే ఉందని అన్నారు.

'వ్రాత, రాత' వేరువేరు..

నన్నయ వాఙ్మయ వేదిక వ్యవస్థాపకుడు చింతలపాటి శర్మ మాట్లాడుతూ సంస్కృతాంధ్ర భాషలలో ప్రతి పదానికి, అక్షరానికి హేతుబద్ధత ఉన్నదని, పదాలను మార్చడానికి పత్రికలకు హక్కులేదని అన్నారు. 'వ్రాయడమంటే కాగితంపై లిఖించడం, రాయడమంటే అమృతాంజనం రాయడమని వివరించారు. సీనియర్ పాత్రికేయుడు వి.ఎస్.ఎస్.కృష్ణకుమార్ మాట్లాడుతూ విషయం తెలిస్తే చాలంటూ భాషను విపరీతధోరణులలో ఉపయోగించరాదన్నారు. నేడు తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తున్న ప్రభుత్వం, రేపు ఇంగ్లిష్ పత్రికలే ఉండాలన్న జీవో తీసుకురావచ్చన్నారు. నిత్యవిద్యార్థి డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడుతూ వ్యావహారికంతో పాటు నడవక తప్పదని, అలాగని దైవస్తోత్రాలను వ్యావహారికభాషలో చదవలేం కదా అన్నారు. భారతీయ సాహిత్యపరిషత్ ప్రతినిధి దీక్షితుల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రాంథిక భాష, వ్యావహారిక భాష, పత్రికల భాష అని మూడు తరగతులు ఉన్నాయని, మూడింటి మధ్య సమన్వయం సాధించాలని సూచించారు. ఈప్రయత్నానికి రాజమహేంద్రవరమే నాంది పలకాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఉమాదేవి భాషాపటిమను పెంచుకోవడానికి విద్యావ్యవస్థలో రావలసిన మార్పులను సూచించారు. తెలుగు సారస్వత పరిషత్ వ్యవస్థాపకుడు డాక్టర్ పి.వి.బి.సంజీవరావు సభాసంచాలకునిగా వ్యవహరించారు. కళాగౌతమి తరపున డాక్టర్ అద్దేపల్లి సుగుణ హాజరయ్యారు.

10 శతకాలు..100 నిమిషాలు..1000 పద్యాలు



శతక సహస్ర సౌరభంలో పాల్గొన్న విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, తెలుగు అధ్యాపకులు

- ఎస్‌కేబీఆర్ డిగ్రీ విద్యార్థుల అపురూప విన్యాసం
- రెండు రికార్డు పుస్తకాల్లో నమోదు

అమలాపురం రూరల్ : తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాల ఓ అరుదైన ఘట్టానికి తెర తీసింది. సోమవారం శతక సహస్ర సౌరభం పేరిట కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులు.. వేమన, సుమతి, తెలుగు బాల , కుమార, శ్రీకృష్ణ, హరిజన పిల్లి, మిత్రార్థ, బాపూజీ, విశ్వయోగ శతకాల్లోని వెయ్యి పద్యాలను వంద నిమిషాల వ్యవధిలో పుస్తకం చూడకుండా ఏకబిగిన పఠనం చేసి ఔరా అనిపించారు. ఈ అపురూప విన్యాసాన్ని వీక్షించిన రికార్డులు, అవార్డు సాధకుల సంక్షేమ సంఘం అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శ్యామ్ జాదూగర్, భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ ఎడిటర్ ఎ.అన్నపూర్ణ, ఆంధ్రా బుక్ ఆఫ్ రికార్డ్స్ జ్యూరీ మెంబర్ సీహెచ్ తేజస్వి తమ బుక్స్‌లో కళాశాల పేరు నమోదైన విషయాన్ని ప్రకటించారు. అందుకు సంబంధించిన పత్రాలను కళాశాల పాలకవర్గం కార్యదర్శి జేవీజీఆర్ భానో, ప్రిన్స్‌పాల్ వక్కలంక కృష్ణమోహన్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరికి అందజేశారు. డాక్టర్ కొల్లూరి మాట్లాడుతూ ఈ పది శతకాల్లో భక్తి, దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం, ప్రపంచ శాంతి, మానవతా విలువల వంటి అంశాలున్నాయన్నారు. అనంతరం అందరూ తెలుగు భాషా ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు తెలుగు తల్లి, ఆదికవి నన్నయ, తొలి తెలుగు కవయిత్రి తాళ్లపాక తిమ్మక్క వేషధారణల్లో అలరించారు. వేదికను తెలుగుదనం ఉట్టిపడేలా రంగవల్లులు, మామిడి తోరణాలతో అలంకరించారు. డాక్టర్ కొల్లూరి, తెలుగు అధ్యాపకులు పెమ్మరాజు గోపాల్, కేటీ పద్మజ, బి.కృష్ణమూర్తి, వై.అంజలిలను కళాశాల కార్యదర్శి భానో సత్కరించారు. పద్యాలు పఠించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

■ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం దగ్గరలో కె.యన్.రోడ్ పక్కన 2600 చ॥గ స్థలం అమ్మకమునకు కలదు సంప్ర॥ 99085 27427, 79895 46672. [P- 856154]

PLOT FOR SALE

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 92464 60822 [B-359]

LAND FOR SALE

■ రాజమండ్రి - భూపాలపట్నంలో తారు రోడ్డుకు దగ్గరగా 3 ఎకరముల జీడిమామిడి తోట అమ్మబడును. సంప్ర॥ 96182 17658 & 94905 65818. [R-238]

Services

BUSINESS OFFER

■ రూ.75000/- లకే పేపర్ ప్లేట్స్ మిషన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిష్టర్డ్ కంపెనీ. సంప్ర॥ 97014 10924. [R-212]

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ చాక్‌పీస్‌లు తయారుచేయు పరిశ్రమ నెలకొల్పడం ద్వారా నెలకు అధిక ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. అచ్చులు, ముడిసరుకులు మా వద్ద లభించును. ✆ 7799224518, 9071507522. [B-884224]

GOLD FINANCE

■ బ్యాంకులు, ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారాన్ని మా డబ్బులతో విడిపించి ఈ రోజు మార్కెట్ రేటును బట్టి కొనబడును. క్యారెట్‌నుబట్టి రేటు. Cont: 87121 66616 [R-860201]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■ బ్యాంకులు/ప్రైవేటు సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి, మార్కెట్టు ధరకు కొనబడును. Cont: 96039 41444. [R-840344]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

HEALTH CARE

WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14276]

Education

■ D.Ed SEATS కలవు LAST CHANCE D.Ed పాతబ్యాచ్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు.అతి తక్కువ (కౌన్సిలింగ్ ఫీజ్) వివరాలకు M.V.R D.Ed కాలేజ్-అత్తిలి Contact : 94410 92044, 99086 60445. [P-856061]

■ A.U. ద్వారా B.A.,/B.Com.,/B.Sc.,(All) వన్ సిట్టింగ్ (Disc.). ఏ విద్యార్హత లేకుండా B.A/ B.Com / B.Sc ఎంట్రన్స్. 100% పాస్ గ్యారంటీ కోచింగ్ అండ్ గైడెన్స్. M.A./M.Com/M.Sc (All) & MBA డైరెక్ట్ 10th & ఇంటర్ వన్‌సిట్టింగ్. గత 27సం॥లుగా 100% ఫలితాలు. మోడ్రన్, తాడేపల్లిగూడెం. : 98482 28758, 83097 36046. [P-26]

Wanted

■ ప్రముఖ టెలిషాపింగ్ కంపెనీలో పనిచేయుటకు ఫీల్డ్ బాయ్స్ కావలెను. Qul: ఇంటర్ P/F. Age : 35 సం॥లోపు. Cont: రాజమండ్రి. 9am to 6pm. 93961 44433. [R-860202]

■ ప్రముఖ MNC కంపెనీలో పని చేయుటకు యువతీ, యువకులు కావలెను. వ: 18-28 Qly : 10th నుండి PG వరకు, ఆకర్షణీయమైన జీతం మరియు ఉచిత వసతి కలదు. ✆ 88854 93140 [B-518]

■ 10th, ఇంటర్ (P/F) కలిగిన APEX కం.లో జాబ్ చేయుటకు 28 సం॥లలోపు యువకులు కావలెను. వేతనం కేటగిరిని బట్టి నిర్ణయించెదరు. రూమ్ ఫ్రీ. ఫీజ్‌లేదు. ✆ 91824 27345 [B-1295]

■ వైజాగ్, అనకాపల్లిలో ప్రారంభించిన మా ఆఫీస్ లో జాబ్ చేయుటకు (స్త్రీ/పు)కావలెను. Age : 18 to 35, Qlf.: 7th to డిగ్రీ + ITI (P/F) 63 మంది స్టాఫ్ కావలెను. ఫ్రీరూం కలదు. 94930 23225, 99857 37011 [V- 5602]

■ గాలిమరల కంపెనీ నందు పని చేయుటకు ITI, డిప్లొమా అభ్యర్థులు కావలెను. జీతం: 11,000/- to 13,000/- + P.F, ESI + అకామిడేషన్. డైరెక్ట్ జాయినింగ్ సెల్: 9014381114. [A-2585]

■ రాజమండ్రిలో పనిచేయుటకు బ్రాంచి మేనేజర్లు (రిటైర్డ్ డిఫెన్స్) & సెక్యూరిటీ గార్డ్స్, కాకినాడలో సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ✆ 99491 65747, 78382 93578 [B-599195]

■ Hyd. లోని MMC హెల్త్‌కేర్ నందు పనిచేయుటకు ఆయాలు, నర్సులు, వార్డ్ బాయ్స్ కావలెను. జీ: 8-12వేలు. రూం+ భోజనం ఫ్రీ. సంప్ర: RTC కాలనీ, తిరుమలగిరి, Hyd. 9000638842. [HA-9242]

■ సౌది ఎయిర్ పోర్ట్ లేబర్, లైట్ & హెవీ డ్రైవర్స్ దుబాయ్ కంపెనీ లేబర్, డీజిల్ మెకానిక్. 93941 33165, 94945 60315. Lic No. B0473/ MUM/PAR/1000+/5/8502/2009. [R-840486]

■ Wanted Marketing Executive to work in reputed Industrial Spares shop. No experience needed. should be willing to travel East & West Godavari Dists. Contact with photo. Sree Rama mill stores, opp : Hotel Challa Residency, T. Nagar, RJY [R-860108]

■ విజయవాడలోని ప్రముఖడిజిటల్ కలర్ ల్యాబ్ కు రాజమండ్రి టౌన్, రాజానగరంలలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 91333 06655, 80961 85999 [B-610]

■ Male Principal Good Salary, Qualification any degree, Age: 35 to 45, Male Course incharge Good Salary Qualification any degree Age:28plus, Marketing team leaders, Qualification inter/ degree. Two wheeler must, working place Rajahmundry. Send, Name, Qualification age to 89784 80429 [G-874]

■ కాకినాడ త్రివేణి సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాలలో పనిచేయుటకు GNM, ANM చేసిన నర్సులు, డెంటల్ చైర్ సైడ్ అసిస్టెంట్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఇంటర్వ్యూ : ఆగస్టు 30,31 తేదీల లో ఉ॥ 10గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు., అడ్రస్ : 2-16-1, కనకదుర్గ గుడి ఎదురుగా, శిరంగు వారి వీధి, వెంకట్‌నగర్, ఆదిత్యస్కూల్ వద్ద, కాకినాడ. సెల్: 91770 87777. [R-43]

2019లో వైఎస్సార్ సీపీ విజయం ఖాయం


చిర్ల జగ్గిరెడ్డి

ఆలమూరు (కొత్తపేట) : 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల, కాకినాడతో పాటు రాష్ట్రంలోని అత్యధిక సీట్లు వైఎస్సార్ సీపీ సాధించడం, జగన్ సీఎం కావడం ఖాయమని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఓటర్లను భయపెట్టి వందల కోట్ల రూపాయలు వెదజల్లి నంద్యాల ఉప ఎన్నికల్లో గెలిచామంటూ టీడీపీ విర్రవీగుతోందని కొత్తపేట మండలం చెముడులంకలో సోమవారం ఆయన విలేకరులతో అన్నారు. ప్రస్తుత ఫలితంతో వైఎస్సార్ సీపీ శ్రేణులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రెట్టించిన ఉత్సాహంతో సాధారణ ఎన్నికల్లో తడాఖా చూపించేందుకు సన్నద్ధం కావాలన్నారు. రాష్ట్ర పాలనా యంత్రాంగాన్ని అమరావతి నుంచి నంద్యాలకు తరలించి, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి సాధించిన విజయం సీఎం చంద్రబాబు పాలన వల్లే అంటే పొరపాటేనన్నారు. నంద్యాల ఎన్నికల్లో అధికార పార్టీ అనుసరించిన అనైతిక విధానాలను రాష్ట్ర ప్రజలందరూ గమనించారన్నారు. నైతిక విలువలకు కట్టుబడిన వైఎస్సార్‌సీపీకి తాత్కాలికంగా పరాజయం ఎదురైనా సాధారణ ఎన్నికల్లో ప్రజలు పట్టంకడతారన్నారు. సీఎం చంద్రబాబుకు చిత్తశుద్ధి, పాలనపైన నమ్మకం ఉంటే వైఎస్సార్‌సీపీ నుంచి ఫిరాయించిన 20 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలని ఆయన సవాల్ విసిరారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు ఆయన వెంట ఉన్నారు.

ఉప ఎన్నిక ఫలితాల్లో టీడీపీ మైండ్ గేమ్


జిల్లా వైఎస్సార్ సీపీ కార్యదర్శి రాజబాబు

అమలాపురం రూరల్ : నంద్యాలలోని ఓటర్లను భయపెట్టి, కోట్లాది రూపాయలు కుమ్మరించి మైండ్ గేమ్ ఆడి టీడీపీ సాధించిన విజయం నిజమైన గెలుపు కాదని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి శెట్టిబత్తుల రాజబాబు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలపై సోమవారం రాజబాబు మాట్లాడుతూ 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో 17 స్థానాల్లో టీడీపీ డిపాజిట్లు గల్లంతైన విషయం మరువరాదన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఓటర్లకు డబ్బులు ఎరవేసి గెలిచారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు టీడీపీ వైపు ఉన్నారనుకోవడం హాస్యాస్పదమన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించి ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. ప్రతి కార్యకర్త ఆత్మ విశ్వాసం కోల్పోకుండా జగన్‌మోహన్‌రెడ్డి బాటలో నడిచి ప్రజా కంటక ప్రభుత్వాన్ని ఓడించేందుకు కృషి చేయాలన్నారు.

కార్యకర్తలూ.. అధైర్య పడవద్దు


కొల్లి నిర్మలకుమారి

ఆలమూరు : నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమితో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులెవ్వరూ అధైర్యపడవద్దని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా మహిళ అధ్యక్షురాలు కొల్లి నిర్మలకుమారి సూచించారు. ఆలమూరులో తమ నివాసంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఉప ఎన్నికల్లో అడగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడి, సుమారు రూ.200 కోట్లు ఖర్చుపెట్టి సాధించిన విజయం సీఎం చంద్రబాబు గొప్పతనం కాదన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టీడీపీకి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైఎస్సార్ సీపీ నుంచి ఫిరాయించిన 20 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు సిద్ధపడితే టీడీపీ బండారం బయటపడుతుందన్నారు.

జిల్లా ప్రధాన న్యాయస్థాన సీఏఓగా సీతారామరాజు


సీతారామరాజును అభినందిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముప్పాళ్ల

తాడితోట (రాజమహేంద్రవరం సిటీ) : తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయస్థాన ముఖ్య పరిపాలనాధికారి (సీఏఓ)గా పెనుమత్స సీతారామరాజు నియమితులయ్యారు. ఆయన సోమవారం రాజమహేంద్రవరం జిల్లా కోర్టు ప్రాంగణంలోని కార్యాలయంలో తాత్కాలిక పరిపాలనాధికారి ఏవీవీ సత్యనారాయణ మూర్తి నుంచి బాధ్యతలు స్వీకరించారు. పి. సీతారామరాజు కృష్ణా జిల్లా న్యాయస్థానంలో వివిధ హోదాలలో పని చేశారు. పదోన్నతిపై ఆయన సోమవారం ఈ బాధ్యతలు స్వీకరించారు. న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై. రామారావు, జిల్లా కార్యదర్శి ఏఎస్ జనార్దనరావు, న్యాయశాఖ సంఘం పట్టణ అధ్యక్షుడు పీఎస్‌వీవీఎస్ఎస్ ప్రసాద్, కార్యదర్శి దుప్పాడ నాగేశ్వరావు, కొమరపు రాజ్‌కుమార్, రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముప్పాళ్ళ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్డు తెగల సంక్షేమానికి కృషి


రాష్ట్ర ఎస్టీ శాసనసభా కమిటీ చైర్మన్ మోడెం శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న బేతాళ వెంకటేశ్వరరావు

దానవాయిపేట (రాజమహేంద్రవరం) : షెడ్యూల్డు తెగల సంక్షేమానికి, అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని రాష్ట్ర షెడ్యూల్డు తెగల శాసనసభా కమిటీ చైర్మన్ మోడెం శ్రీనివాసరావు అన్నారు. రంపచోడవరం పర్యటనలో భాగంగా సోమవారం ఆయనతోపాటు కమిటీ సభ్యులు కె. రత్నాబాయి, రంపంచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, వి.బాలసుబ్రహ్మణ్యం తదితరులు రాజమహేంద్రవరం లా హాస్పిన్ హోటల్‌లో కొద్దిసేపు బస చేశారు. చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పర్యటించి అక్కడ ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తామన్నారు. రంపచోడవరం ప్రాంతంలో విద్య, ఉద్యోగం రిజర్వేషన్లు అమలు, రోస్టర్ పద్ధతని సమీక్షిస్తామని ఆయన తెలిపారు. కమిటీ సభ్యులను రాష్ట్ర దళిత సంఘాల నాయకులు బేతాళ వెంకటేశ్వరరావు, టి.రమణ, ఎ.రామకృష్ణ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దేశంలో దళితులకు ఉన్న 15 శాతం రిజర్వేషన్‌ను 18 శాతానికి పెంచాలని కోరారు.

కొబ్బరి చెక్కల వేలం ద్వారా రూ.37.40 లక్షల ఆదాయం

వాడపల్లి (ఆత్రేయపురం): కోనసీమ తిరుపతి ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కొబ్బరి చెక్కలు పోగు చేసుకునేందుకు వేలంపాట నిర్వహించగా సంవత్సర కాలం పరిమితికి రూ. 37.40 లక్షల ఆదాయం వచ్చినట్టు ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. ఆలయ ఆవరణలో సోమవారం ఈఓ సత్యనారాయణరాజు, ఆలయ కమిటీ నిర్వాహకుల పర్యవేక్షణలో ఈ వేలం పాట నిర్వహించారు. అక్టోబర్ 1 నుంచి 30 సెప్టెంబర్ 2018 వరకు సంవత్సరకాలం పాటు కొబ్బరి చెక్కలు పోగు చేసుకునే హక్కును రూ. 37.40 లక్షలకు టి.తిమ్మాపురం గ్రామస్తుడు రెడ్డి సూరిబాబు వేలం పాటలో దక్కించుకున్నాడు. గత ఏడాది ఈ వేలం ద్వారా రూ 23.16 లక్షల ఆదాయం రాగా ఈ ఏడాది రూ 37.40 లక్షల ఆదాయం వచ్చినట్టు ఈఓ తెలిపారు. ఇది గత ఏడాది కంటే రూ. 14.24 లక్షలు అధికం అన్నారు. ఆలయ పర్యవేక్షకులు సాయిరామ్, శ్రీదేవి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏరువాక శాస్త్రవేత్త ప్రవీణ



కాంప్లెక్సు ఎరువులు వేయరాదు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ) : ప్రస్తుతం వరి చిరుపొట్టదశలో ఉందని రైతులు కాంప్లెక్సు ఎరువులు వేయరాదని, యూరియాతో కలిసి పొటాషియం వేసుకోవాలని ఏరువాక శాస్త్రవేత్త ప్రవీణ పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో సోమవారం కాకినాడ, పెదపూడి, సామర్లకోట మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణంతో పొడ తెగులు, దుబ్బుకుళ్లు తెగులు సోకే అవకాశం ఉందని దీని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఏలికపాములు నివారణకు క్లోరిఫైరిఫాస్ మం దును పిచికారీ చేయాలన్నారు. ఆత్మ డీపీడీ సుశీల మాట్లాడుతూ రైతులు వ్యవసా య అనుబంధశాఖలు నిర్వహించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ ఏడీ సి.భవానీ మాట్లాడుతూ సేందియ వ్యవసాయం, అజొల్లా పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. తిమ్మాపురం పశువైద్యాధికారి సురేష్ ప్రభుత్వం అమలు చేస్తున్న పశుగ్రాస పథకాన్ని వివరించారు. పదిసంవత్సరాలుగా ఏరువాక శాస్త్రవేత్తగా పనిచేసిన ప్రవీణ పదోన్నతిపై తిరుపతి వ్యవసాయ కళాశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమెను సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు పాల్గొన్నారు.

వరిలో కలుపు నివారణ చర్యలు

ఆత్రేయపురం (కొత్తపేట) :

విచక్షణ రహితంగా పురుగు మందులు వినియోగించడం పంటలకు అనర్థమని ఆత్రేయపురం మండల వ్యవసాయ శాఖ అధికారి కె.సునీత రైతులకు సూచించారు. పురుగు మందులు అధికంగా వినియోగించిన ఉత్పత్తులకు మార్కెట్‌లో గిరాకీ కూడా తక్కువ ఉంటుందన్నారు. వరి పైరులో కలుపును సకాలంలో నివారించుకుంటే దిగుబడి బాగుంటుందన్నారు. ఆమె ఇంకా ఇలా వివరించారు...



వరిచేలో కలుపును తీస్తున్న దృశ్యం

వరి నాట్లు ప్రారంభం నుంచే కలుపు నివారణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చు. వరిలో ఊద తదితర గడ్డి జాతి మొక్కలు ఉంటే బ్యుటాక్లోర్ 50 శాతం 1 నుంచి 1.5 లీటర్లు లేదా అనిలోఫాస్ 30 శాతం 500 మి.లీ. లేదా ప్రెటిలాక్లోర్ 50 శాతం 500 మి.లీ ఏదో ఒక దానిని ఎకరాకు 25 కిలోల పొడి ఇసుకలో కలిపి, నాటిన 3 నుంచి 5 రోజుల్లో పలుచగా నీరు పెట్టి సమానంగా వెదజల్లాలి. 35 నుంచి 50 గ్రాముల ఆక్సాడయార్జిల్ 80 శాతం పొడి మందును 500 మి.లీ. నీటితో కలిపి ఆ ద్రావణాన్ని 20 కిలోల పొడి ఇసుకతో కలిపి నాటిన 3 నుంచి 5 రోజుల్లో పలుచగా నీరు పెట్టి సమానంగా వెదజల్లాలి. వరి నాట్లు వేసిన 8 నుంచి 10 రోజుల తరువాత కూడా కలుపు మొక్కలు ఉంటే పైరజోసల్ఫ్యూర్ 15 శాతం ఎకరాకు 50 గ్రాముల చొప్పున 200 లీటర్లు నీటితో కలిపి పొలంలో నీటిని తీసి వేసిన తరువాత సమానంగా పిచికారీ చేయాలి. వరి నాట్లు వేసిన 25–30 రోజులప్పుడు పొలంలో వెడల్పాటి కలుపు మొక్కలు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఎకరాకు 400 గ్రాములు 2,4–డి సోడియం సాల్ట్ 80 శాతం పొడి మందును 200 లీటర్ల నీటితో కలిపి పొలంలో నీటిని తీసిన తరువాత కలుపు మొక్కలపై పడేటట్టు పిచికారీ చేయాలి. పురుగు మందుల



మండల వ్యవసాయాధికారి సునీత

కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి. పైరును ఆశించినది కీటకమా లేక తెగులా అనేది రైతులు ముందుగా నిర్ధారించుకోవాలి. వ్యవసాయశాఖ సిఫార్సు చేసిన మందులు మాత్రమే కొనుగోలు చేయాలి. లీకేజీలేని, సీలు సరిగా ఉన్న సస్యరక్షణ మందులనే కొనాలి. విష ప్రభావం కోల్పోయే తేదీని గమనించాలి. కొనేటప్పుడు షాపు యజమాని నుంచి రశీదు తప్పక తీసుకోవాలి. సిఫార్సు చేసిన మోతాదు, సిఫార్సు చేసిన దఫాల్లోనే పురుగు మందులు వాడాలి. ఒకే రకం మందు ఎక్కువ సార్లు వాడకూడదు. మూడు రకాల పురుగు మందులు కలిపి పిచికారీ చేయకూడదు. పైరు పై నుంచి కింది వరకూ పూర్తిగా తడిసే విధంగా పిచికారీ చేయాలి.

వరి పైరులో తెగుళ్ల నుంచి మూడంచెల రక్షణ

- రైతుకు మూడు రకాల ప్రయోజనాలు
- ఇండోఫిల్ వారి నూతన ఆవిష్కరణ ఇంప్రెషన్

తాడితోట,(రాజమహేంద్రవరం సిటీ) : వరి పైరులో తెగుళ్ల నుంచి ఇంప్రెషన్ నూతన తెగుళ్ల మందు మూడంచెల రక్షణ ఇస్తుందని ఇండోఫిల్ సంస్థ ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల సీనియర్ జనరల్ మేనేజర్ టి. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం, జేఎన్ రోడ్డులో సూర్యా గార్డెన్స్‌లో ప్రముఖ భారతీయ బహుళ జాతి సంస్థ ఇండోఫిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో రూపొందించిన ఇంప్రెషన్ నూతన తెగుళ్ల మందును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.కె. మోడీ గ్రూప్‌లో అంతర్భాగంగా ఉంటూ ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీగా ఎదిగి సుమారు 90 దేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు, పశ్చిమ గోదావరి



జ్యోతి వెలిగించి ఇంప్రెషన్‌ను ఆవిష్కరిస్తున్న సీనియర్ జనరల్ మేనేజర్ నారాయణరెడ్డి తదితరులు

జిల్లాల్లో వరి ప్రధాన పంటగా ఉండి సుమారు 4.5 మిలియన్ హెక్టార్లు సాగుకు సహకరిస్తోందన్నారు. రీజనల్ సేల్స్ మేనేజర్ ఎ.అంజిరెడ్డి మాట్లాడుతూ రైతుకు మూడు రకాల ప్రయోజనాలు కలగజేస్తుందన్నారు. ఎజోల్, ట్రైజోల్ అనే రసాయనాల కలయికలతో మూడు రెట్లు ప్రభావంతో తెగుళ్లను అరికడుతుందని తెలిపారు. ముఖ్యంగా వరి పైరులో పొడ,(మాగుడు), అగ్గి తెగులును ఒకేసారి సమర్థవంతంగా నిర్మూలించగల అంతర్వాహిక చర్య కలిగిన మందు ఇదని పేర్కొన్నారు. ప్రొడక్టు మేనేజర్ రాధే శ్యామ్ మాట్లాడుతూ ఇంప్రెషన్ వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను, వరి పంట యాజమాన్యంలో తెగుళ్ళ నివారణలో దాని సామర్థ్యాన్ని వివరించారు. ఈ తెగుళ్ళ మందు రాకతో కంపెనీ ఉత్పత్తుల శ్రేణి మరింత బలపడిందని అన్నారు. దీని వాడకం కారణంగా నాణ్యమైన, బంగారు వన్నె గల బరువైన ధాన్యం, విరుగుడు శాతం తక్కువ కలిగి ఎకరానికి అధిక దిగుబడి అందిస్తుందన్నారు. ప్రొడక్టు మేనేజర్ జి.పెంచల్ రాజు మాట్లాడుతూ ద్రావకం తయారు చేసేటప్పుడు మిశ్రమం చేయడం సులభతరమే కాకుండా పైరులో సమాంతరంగా అన్ని విభాగాలకు చొచ్చుకొని పోయి వివిధ రకాల తెగుళ్లను నివారించడమే కాకుండా పర్యావరణానికి, వాడకం దారుడిని సురక్షితంమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రీజనల్ సేల్స్ మేనేజర్ కె. సుధాకర రెడ్డి, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ వై.శ్రీకర్ రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

వాసిరెడ్డికి మాజీ మంత్రి బొత్స పరామర్శ



ఏసుదాసును పరామర్శిస్తున్న బొత్స, చలమలశెట్టి సునీల్ తదితరులు

కాకినాడ : కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఆందోళన సందర్భంగా తొక్కిసలాటలో గాయపడిన జిల్లా కాపు సద్భావన సంఘ అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం పరామర్శించారు. కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని రామారావుపేటలోని ఆస్పత్రిలో ఉన్న ఆయనను బొత్సతోపాటు వైఎస్సార్ సీపీ కాకినాడ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్ పరామర్శించారు. ఏసుదాసు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగిన తీరును వాసిరెడ్డి వారికి తెలియజేశారు. ఆయన త్వరగా కోలుకోవాలని బొత్స, చలమలశెట్టి పేర్కొన్నారు. వీరి వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కర్రి పాపారాయుడు, మిండగుదిటి మోహన్, మాజీ కార్పొరేటర్ బసవా చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

సీపీఎస్ రద్దు కోసం మిలియన్ మార్చ్

కాకినాడ క్రైం :

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు కోసం సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో మిలియన్ మార్చ్‌ని నిర్వహిస్తున్నట్టు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీవీ రమణ, డీఏ రత్నరాజు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టే వరకు ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో విజయవాడ తరలిరావాలని కోరారు.

సంస్థ అలసత్వం.. విద్యార్థులకు శాపం

- పరీక్ష రాయలేకపోయిన 151 మంది డిగ్రీ, పీజీ అభ్యర్థులు
- విద్యాసంవత్సరాన్ని కోల్పోయిన వైనం
- వచ్చే ఏడాది పరీక్ష రాయిస్తామని నిర్వాహకుల హామీ

మండపేట : దూర విద్య పద్ధతిలో డిగ్రీ, పీజీ చదువుకుంటున్న విద్యార్థులు ఓ ప్రైవేటు సెంటర్ నిర్వాహకుల అలసత్వం కారణంగా మండపేట డిగ్రీ కళాశాలలో పరీక్ష రాయలేకపోయిన ఘటన పట్టణంలో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే... ద్రాక్షారామలోని ప్రతిభ డిగ్రీ కళాశాల నిర్వాహకులు తిరుపతి వెంకటేశ్వరా యూనివర్సిటీ ద్వారా సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. 121 మంది డిగ్రీ, 30 మంది పీజీ దూరవిద్యా పద్ధతిలో చదివేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సెంటర్ ద్వారా చేరారు. సుమారు రూ.మూడు లక్షల వరకూ విద్యార్థుల నుంచి ఫీజు రూపంలో సెంటర్ నిర్వాహకులు వసూలు చేశారు. యూనివర్సిటీకి సకాలంలో ఫీజు సొమ్మును చెల్లించడంతో పాటు విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్ చేయడంలో అలసత్వం వహించారు.



పట్టణంలోని పరీక్షా కేంద్రం వద్ద ఆందోళనలో ఉన్న అభ్యర్థులు

హాల్ టిక్కెట్లు రాకపోవడంతో పరీక్ష రాసేందుకు పట్టణంలోని డిగ్రీ కళాశాలకు వచ్చిన అభ్యర్థులు ప్రతిభా డిగ్రీ కళాశాల సెంటర్ నిర్వాహకులపై మండిపడ్డారు. యూనివర్సిటీ ప్రతినిధితో పలువురు అభ్యర్థులు మాట్లాడగా సెంటర్ నిర్వాహకుల నుంచే సమస్య తలెత్తిందన్నారు. చెల్లించిన ఫీజు సొమ్మును తిరిగి చెల్లించాలని నిర్వాహకులను అభ్యర్థులు డిమాండ్ చేశారు. అందుకు అంగీకరించిన సెంటర్ నిర్వాహకులు వచ్చే విద్యా సంవత్సరం తామే విద్యార్థుల ఫీజు చెల్లించి పరీక్షలు రాయిస్తామని హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది.

డాక్టర్ ప్రవీణ పదోన్నతిపై బదిలీ

కరప (కాకినాడ రూరల్) : కాకినాడ ఏరువాక కేంద్రం కో–ఆర్డినేటర్, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ పీఎల్ ఆర్జే ప్రవీణ పదోన్నతిపై బదిలీ అయ్యారు. కరప మండలం నడకుదురు



బదిలీఅయిన డాక్టర్ ప్రవీణ



డాక్టర్ నందకిశోర్

లోని ఏరువాక కేంద్రంలో సోమవారం డాక్టర్ ప్రవీణ విలేకర్లతో మాట్లాడారు. తిరుపతి శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో ప్రొఫెసర్ ఎక్స్‌టెన్షన్‌గా పదోన్నతి వచ్చిందన్నారు. ఏరువాక కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ ఎం.నందకిశోర్‌కు సీనియర్ శాస్త్రవేత్తగా పదోన్నతి లభించింది. నడకుదురులోని ఏరువాక కేంద్రం కో–ఆర్డినేటర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అన్ని మండలాల్లో పర్యటిస్తూ వివిధ పంటల సాగు మెళుకువలు రైతులకు వివరించి, అవగాహన కల్పిస్తామని డాక్టర్ నందకిశోర్ తెలిపారు.

స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుదాం

మేయర్ రజనీ శేషసాయి



తడి, పొడి చెత్త సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మేయర్ రజనీ శేషసాయి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం సిటీ) : రాజమహేంద్రవరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్ది రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రజలందరూ సహకరించాలని నగర మేయర్ పంతం రజనీశేషసాయి విజ్ఞప్తి చేశారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో తడిచెత్త, పొడిచెత్త సేకరణ ప్రక్రియను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో చెత్త సేకరణ కోసం పారిశుద్ధ్య సిబ్బందికి మూడు చక్రాల సైకిళ్లు అందజేస్తున్నామని చెప్పారు. వాటి ద్వారా తడి, పొడి చెత్తలను సేకరిస్తారన్నారు. ప్రజలందరూ విధిగా తడి చెత్తను ఆకుపచ్చ రంగు డబ్బాలోనూ, నీలిరంగు డబ్బాలో పొడిచెత్త విడివిడిగా వేయాలన్నారు. అదనపు కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆహార వ్యర్థాలు తడి చెత్తగాను, ఇనుప, ప్లాస్టిక్ వస్తువులు, కాగితాలను పొడి చెత్తగాను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రెడ్డి పార్వతి, శానిటరీ సూపర్‌వైజర్లు నారాయణరావు, శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ ఫణిరామ్ తదితరులు పాల్గొన్నారు.

పందులను పునరావాస కేంద్రానికి తరలించాలి

- మేయర్ రజనీ శేషసాయి
- కొండ గుంటూరులో జంతు సంరక్షణ పునరావాస కేంద్రం



పునరావాస కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నగర మేయర్ పంతం రజనీ శేషసాయి

రాజమహేంద్రవరం రూరల్ : రాజమహేంద్రవరం నగరంలోని పందులను, పశువులను కొండగుంటూరులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించాలని నగర మేయర్ పంతం రజనీశేషసాయి వాటి పెంపకందారులను ఆదేశించారు. కొండగుంటూరులోని నగరపాలకసంస్థ స్థలంలో ఏర్పాటు చేసిన జంతు సంరక్షణా పునరావాస కేంద్రాన్ని ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ కమిషనర్ వి. విజయరామరాజు పశువులు, పందుల పెంపకందారులతో మాట్లాడారు. సెప్టెంబరు మూడో తేదీ నాటికి పశువులను, పందులను పునరావాస కేంద్రానికి తరలించాలన్నారు. దీనిపై ఆయన ఎరుకుల సంఘం అధ్యక్షుడు మంగర అప్పారావు, కార్యదర్శి గాడా ప్రసాద్, సభ్యులు సింగం పెన్నయ్య, ఇంద్రన్న తదితరులతో కమిషనర్ మాట్లాడారు. పర్యావరణానికి ఆటంకం కలిగించని రీతిలో జంతు సంరక్షణ, పోషణ ఉండాలన్నారు. పునరావాస కేంద్రానికి విద్యుత్, నీటి సరఫరా ఏర్పాటు చేయాలని ఎరుకుల సంఘ అధ్యక్షుడు అప్పారావు కోరారు. గ్రామపెద్ద చిట్టిబాబు, నగరపాలకసంస్థ ఎస్ఈ ప్రకాష్, డిప్యూటీ కమిషనరు ఫణిరామ్, ఆరోగ్య అధికారి డాక్టర్ ఇందిర, మేనేజర్ శ్రీనివాసరావు, శానిటరీ సూపర్‌వైజర్ నారాయణరావు, ఎంఈ సత్యకుమారి, కార్పొరేటర్లు మానుపాటి తాతారావు, కె.చండీప్రియ, కె.రామకృష్ణ, రెవెన్యూ అధికారి కేబీఆర్ రవికుమార్ పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు

ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ విజయరామరాజు

కోటగుమ్మం (రాజమహేంద్రవరం సిటీ) :

అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాజమహేంద్రవరం ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వి.విజయరామరాజు తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వినతులను పరిశీలించి ప్రభుత్వ అనుమతితో వాటిని మంజూరు చేస్తామన్నారు. ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి స్థలాలు కేటాయించలేమన్నారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులకు దశలవారీగా ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. పింఛన్ కోసం దరఖాస్తుకునే వారు రేషన్, ఆధార్ కార్డుల జిరాక్సులు తప్పని సరిగా జత చేయాలని సూచించారు. వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే వారు భర్త మరణ ధ్రువీకరణ పత్రం కూడా జత చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మహిళ నుంచి అర్జీ స్వీకరిస్తున్న ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ విజయరామరాజు

ఘనంగా గణపతి హోమం



గరిక పూజలందుకున్న గణేషుడు



గణపతి హోమం నిర్వహిస్తున్న భక్తులు

రాజమహేంద్రవరం కల్చరల్ : నగరంలోని 23వ వార్డు నంది వాడవారి వీధిలోని వజ్రగణపతి ఆలయంలో సోమవారం సాయి గణేశ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలోగణపతి హోమం, గరిక పూజలు ఘనంగా జరిగాయి. ఉత్సవ కమిటీ సభ్యులు వాకచర్ల కృష్ణ, సూర్యకుమారి దంపతులు, యతిరాజ సంపత్‌కుమార్, రేణుక దంపతులు ఈ పూజల్లో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

జాంపేట గణనాథునికి 25 కేజీల లడ్డూ



జాంపేట గణేశ్ ఉత్సవ కమిటీకి 25 కేజీల లడ్డూ అందజేస్తున్న ఎఫ్ఎం రేడియో నిర్వాహకులు

రాజమహేంద్రవరం కల్చరల్ : ఉభయ గోదావరి జిల్లాల సంగీత అభిమానులకు చిరపరిచితమైన ఎఫ్ఎం రేడియో పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా, మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీలకు 25 కేజీల లడ్డూలను అందజేస్తున్నారు. సోమవారం జాంపేటలోని గణేశ్ ఉత్సవ కమిటీకి ఈ లడ్డూను అందజేశారు. మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు వాట్సప్ నంబర్ 99857 44668 కు వివరాలు పంపితే, లడ్డూలను అందజేస్తామని ఎఫ్ఎం రేడియో అడ్మిన్ మేనేజర్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జే మురళి, శ్రీనుమామ, గ్రూప్ హెడ్ బుచ్చిబాబు, మార్కెటింగ్ మేనేజర్ వంశి తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి జైలు

రాజమహేంద్రవరం క్రైం : మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురు డ్రైవర్లకు జైలు శిక్ష విధిస్తూ సోమవారం కోర్టు తీర్పు చెప్పింది. పోలీసులు తెలిపిన వివరాలి... ట్రాఫిక్ డీఎస్పీ వై.వి.రమణ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సిహెచ్.సూరిబాబు, ఆర్.ఎస్.కె.బాజీలాల్, సిబ్బంది జాతీయ రహదారి, నగరంలోని వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుతుపున్న 21 మందిపై కేసు నమోదు చేశారు. నిందితులను 1వ స్పెషల్ జేఎఫ్‌పీఎం కోర్టులో హాజరుపరచగా 17 మందికి ఒక్కొక్కరికి రూ.2 వేలు చొప్పున జరిమానా విధించారు. నలుగురు నిందితులు గోరక్షణపేటకు చెందిన ఆటో డ్రైవర్ ఎలమర్తి ప్రసాద్, వీరభద్రనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ లొలుగు దుర్గా కన్నయ్య, ఆదర్శనగర్‌కు చెందిన ఖాజా ఇలాయిల్ అలీషేక్, నల్గొండ జిల్లా కొండూరు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మహ్మద్ జాన్మీయాలకు 10 రోజులు జైలు శిక్షతో పాటు రూ.1000 చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి గరిమెళ్ళ నరసింహారావు తీర్పు చెప్పారు.

అలరించిన గాత్ర కచేరీ



గాత్ర కచేరీ నిర్వహిస్తున్న సుమద్యుతి

రాజమహేంద్రవరం కల్చరల్ : విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల కళా వేదికపై నెలవారీ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సుమద్యుతి గాత్ర కచేరీ శ్రోతలను అలరించింది. అనంతరం హైదరాబాద్ అన్నమాచార్య సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వెంకట రమణమూర్తిని సత్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.వి.ప్రసన్నకుమారి, కూచిపూడి నాట్యాచార్యుడు పసుమర్తి శ్రీనివాసశర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్అదాలత్ ద్వారా విద్యార్థినికి న్యాయం

తాడితోట, (రాజమహేంద్రవరం సిటీ) : లోక్ అదాలత్ ద్వారా విద్యార్థినికి సత్వర న్యాయం లభించిందని లోక్ ఆదాలత్ చైర్మన్ వి.వెంకట ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలివి... 'ఎస్టీ కులానికి చెందిన జగన్నాథం వెంకటేశ్వర్లు తన కుమార్తె పుణ్యవతిని చెన్నై కేంద్రీయ విద్యాలయంలో 1 నుంచి 5వ తరగతి వరకూ చదివించారు. అతను పని చేస్తున్న కంపెనీ మూసివేయడంతో జీవనోపాధి లేక చెన్నై కేంద్రీయ విద్యాలయంలో టీసీ తీసుకొని బతుకు దెరువు నిమిత్తం రాజమహేంద్రవరానికి జూలై నెలలో వచ్చేశారు. తన కుమార్తెను స్థానిక కేంద్రీయ విద్యాలయంలో 6వ తరగతి చేర్పేందుకు ప్రవేశం కోసం అడిగారు.

విద్యాలయం వారు సికింద్రాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయం డిప్యూటీ కమిషనర్ నుంచి ఉత్తర్వులు తీసుకురావాలని సూచించారు. దీంతో విద్యార్థి తండ్రి జూలై 10న రాజమహేంద్రవరంలోని శాశ్వత లోక్ అదాలత్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కేసు నమోదు చేసిన కోర్టు స్థానిక కేంద్రీయ విద్యాలయం కార్యాలయానికి నోటీసు జారీ చేసింది. ఆగస్టు 28న ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలని ఆదేశించింది. నోటీసులు అందుకున్న సికింద్రాబాద్ కేంద్రీయ విద్యాలయం డిప్యూటీ కమిషనర్ వెంటనే స్పందించారు. ఎటువంటి రుసుం తీసుకోకుండా పుణ్యవతిని 6వ తరగతిలో చేర్చుకోవాలని ఆదేశిస్తూ రాజమహేంద్రవరంలోని కేంద్రీయ విద్యాలయానికి ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై బాలిక తండ్రి హర్షం వ్యక్తం చేశారు.

బైక్ ఢీ కొని మహిళకు తీవ్ర గాయాలు

రాజమహేంద్రవరం క్రైం : బైక్ ఢీ కొన్న సంఘటనలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఏవీ అప్పారావు రోడ్డుకు చెందిన వెంకట అప్పాలాచార్యులు తన భార్య కనక దుర్గనాగేశ్వరితో కలిసి కోటగుమ్మం సెంటర్‌కు వెళ్తుండగా, జాంపేట మార్కెట్ వద్దకు వచ్చే సరికి వెనుక నుంచి వేగంగా వస్తున్న బైక్ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో కనక దుర్గనాగేశ్వరి రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
   1) ఎరుపు 2) నలుపు
   3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
   1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
   2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
   3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
   4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
   1) క్రిట్రాన్ 2) MOSFET
   3) ఘనస్థితి రిలే 4) సొలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
   1) సిలికాన్ 2) కార్బన్
   3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
   1) ఇనుము 2) కార్బన్
   3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
   1) అతినీలలోహిత కిరణాలు
   2) మైక్రో తరంగాలు
   3) పరారుణ వికిరణం
   4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
   1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
   3) పాలి వినైల్ క్లోరైడ్
   4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
   1) పొటాషియం క్లోరైడ్
   2) సెల్యూలోజ్ నైట్రేట్
   3) పొటాషియం నైట్రేట్
   4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
   1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
   2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
   3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
   4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
   1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేకులు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
   1) బెర్నౌలీ సిద్ధాతం
   2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
   3) పాస్కల్ సూత్రం
   4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
   1) మైక్రో తరంగాలు
   2) పరారుణ తరంగాలు
   3) శబ్ద తరంగాలు
   4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
   1) అనునాద శబ్దం
   2) సంపోషక వ్యతికరణం
   3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
   4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
   1) ఎరుపు 2) తెలుపు
   3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
   1) అనుదైర్ఘ్య తరంగాలు
   2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
   4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్‌ఎస్, నందికొట్కూరు

పదో తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

Real Numbers

Euclid's Divisadfion Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r$, $o \leq r \leq b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since $o \leq r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now $(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as

$x = p_1 p_2 ... p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore





MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these

3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,



8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer


11) e 12) b 13) b 14) c 15) c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి




దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్షైర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

భలే!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



నిర్వాసితులకు న్యాయమైన ప్యాకేజి ఇవ్వాలి

- గిరిజనుల మరణాలపై చలనం లేని సర్కారు
- 'పోలవరం' పూర్తయ్యే వరకూ విలీనసీమలో అభివృద్ధి పనులు చేపట్టాలి
- శాసనసభ ఎస్టీ కమిటీతో ఎమ్మెల్యే రాజేశ్వరి
- ఐటీడీఏలో గ్రీవెన్స్‌సెల్, సమీక్ష నిర్వహించిన కమిటీ



ఐటీడీఏలో గ్రీవెన్స్‌సెల్ నిర్వహిస్తున్న శాసనసభ ఎస్టీ కమిటీ

రంపచోడవరం / గంగవరం :

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయమైన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని వర్తింపు చేయాలని రంపచోడవరం శాసనసభ్యురాలు, శాసనసభ ఎస్టీ కమిటీ సభ్యురాలు వంతల రాజేశ్వరి ఆ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. శాసనసభ ఎస్టీ కమిటీ సోమవారం రంపచోడవరంలో పర్యటించింది. ఏజెన్సీ, విలీన మండలాల గిరిజనుల సమస్యలు, పోలవరం నిర్వాసితుల పునరావాసం, నష్టపరిహారం విషయాలను ఎమ్మెల్యే రాజేశ్వరికమిటీ దృష్టికి తెచ్చారు. ఏజెన్సీలో గిరిజనులు అనారోగ్యాలతో మరణిస్తున్నారని కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, సభ్యులకు చెప్పారు. విలీన మండలాలో కాళ్లవాపు వ్యాధితో, చాపరాయిలో అనారోగ్యాలతో పాటు రాజవొమ్మంగి మండలాలలో మాతాశిశు మరణాలు, గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలలు, గురుకుల పాఠశాలలలో పదుల సంఖ్యలో విద్యార్థుల మరణాలు సంభవిస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. కనుసులూరు నుంచి చదలవాడ గ్రామాన్ని వాగుల మీద బ్రిడ్జిలు నిర్మించాలన్నారు. అటవీ శాఖతో పాటు వివిధ శాఖలలో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చింతూరు వద్ద శబరి నదిపై ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి మంచినీరు అందించాలని, చింతూరులో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటలూ వైద్య సేవలు అందిస్తూ పూర్తిస్థాయి వైద్యులను నియమించాలని కోరారు. కొండరెడ్డి గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యే వరకూ విలీన మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, మోతుగూడెంలో ఉత్పత్తయ్యే విద్యుత్ విలీన మండలాలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన సంక్షేమ బాలికలు ఆశ్రమపాఠశాలలలో బాలికలకు తగ్గట్టుగా వసతులు మరుగుదొడ్లు నిర్మించాలని ఆమె కమిటీ చైర్మన్‌ను కోరారు.

పనుల్లో పారదర్శకత అవసరం..

ఎమ్మెల్సీ టి.రత్నాబాయి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. కనీసం సభ్యులకు అభివృద్ధి కార్యక్రమాలు తెలియడం లేదన్నారు. రహదారుల నిర్మాణాలలో అటవీ అభ్యంతరాలు పరిష్కరించి గిరిజన ఆవాసాలకు రహదార్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసే వరకు విలీన మండలాలలో అభివృద్ధి పనులు కొనసాగించాలన్నారు. విలీన మండలాలకు చెందిన అనేక సమస్యలను ఆయన కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.

మీడియాను దూరం పెట్టిన అధికారులు

ఐటీడీఏలో జరిగిన శాసన సభా ఎస్టీ కమిటీ శాసనసభా కమిటీ కార్యక్రమాలకు అధికారులు మీడియాను కేవలం ఫోటోలకే పరిమితం చేశారు. గ్రీవెన్స్‌సెల్ నిర్వహణ, సమీక్షా సమావేశాలకు విలేకరులను అనుమతించలేదు.

పచ్చనాకుకు కవల సిస్టర్‌లా..



గిన్నె అంచుపై ప్రకృతి చేసిన గ్రీన్ సిగ్నేచర్‌లా..

'ఆకులో ఆకునై.. పూవులో పూవునై.. కొమ్మలో కొమ్మనై.. నునులేత రెమ్మనై..' అంటూ భావకవి దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రకృతిలో అవినాభావంగా లీనమైపోవాలన్న ఆకాంక్షను అందంగా అక్షరీకరించారు. ఈ చిత్రంలోని మిడత ఆ కవి కోరికను సాకారం చేయాలనుకున్నట్టుంది కదూ! ఆ ఆకుపచ్చదనం, ఆకుల్లోని ఈనెలూ, చిరు ఈనెల్లాంటి రేఖలతో అచ్చం పచ్చని ఆకుకు కవలసోదరిలా ఉంది కదూ! చెరువులూ, దొరువులూ, వాగులూ, వంకలూ నీటితో కళకళలాడే వానాకాలంలోనే.. 'ఆ నీరు నాకు అక్కర్లేదు. మనుషులు తాగేదే కావాలి' అన్నట్టు ఓ ఇంట్లోని నీళ్ల గిన్నెను చేరింది. రంగంపేటలో కనిపించిందీ దృశ్యం. – రంగంపేట

గణపతికి లక్ష గరికపూజ



వినాయకునికి లక్షగరిక పూజ చేస్తున్న వేదపండితులు

అయినవిల్లి (పి.గన్నవరం) : చవితి మహోత్సవాల్లో భాగంగా అయినవిల్లి విఘ్నేశ్వరునికి సోమవారం లక్ష గరిక పూజ నిర్వహించారు. ప్రధానార్చకుడు అయినవిల్లి సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. సాయంత్రం స్వామికి ప్రత్యేక హారతులిచ్చారు. ఇంద్రగంటి త్యాగరాజు (అన్నవరం) శాస్త్రీయ సంగీతం, వేదాంతం కూచిపూడి నాట్యకళాపరిషత్ (గుడివాడ) ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యప్రదర్శన, మట్టపర్తి చంద్రశేఖర్ శిష్యబృందం (అమలాపురం) భక్తి సంగీత విభావరి, మందా నాగమణి భాగవతారిణి (యానాం) హరికథ, జగత్ విజేత నాట్యమండలి 'కదలివచ్చిన కనకదుర్గ' జానపద ప్రదర్శనలు జరిగాయి.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

కలెక్టర్ కార్తికేయ మిశ్రా



ఎన్నికల ఏర్పాట్లను వివరిస్తున్న కలెక్టర్ మిశ్రా

కాకినాడ సిటీ : కార్పొరేషన్ పరిధిలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్తికేయ మిశ్రా విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక రంగరాయ మెడికల్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామగ్రి అందజేసే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన ఆర్‌ఎంసీ కౌన్సిల్ హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. 48 డివిజన్లకు మంగళవారం ఎన్నిక జరగనుందని, 196 పోలింగ్ స్టేషన్లలో 2,29,373 మంది ఓటుహక్కును వినియోగించుకోనున్నారన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో సగటున 1,170 మంది ఓటర్లు ఉండగా ఒక స్టేషన్‌లో గరిష్ట సంఖ్యలో 1354 మంది, కనిష్ట సంఖ్యలో 746 మంది ఓటర్లు ఉన్నారన్నారు. పోలింగ్ స్టేషన్‌కు ఒకరు చొప్పున మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తారని, అలాగే ప్రతి పోలింగ్ స్టేషన్లో సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని, శిక్షణ కల్పించిన జేఎన్‌టీయూకే విద్యార్థులు వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తారన్నారు. ఓటర్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన 21 గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక ఫొటో గుర్తింపు పోలింగ్ కేంద్రంలో చూపించి ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. సమావేశంలో కార్పొరేషన్ కమిషనర్ ఆలీమ్ భాషా, సమాచార శాఖ డీడీ ఎం.ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

సజీవ శిల్పాల సృష్టికర్త రాజ్‌కుమార్

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి ప్రశంస



తన తల్లిదండ్రుల నమూనా విగ్రహాలను పరిశీలిస్తున్న మధుసూదనాచారి

కొత్తపేట : జీవకళ ఉట్టిపడే సజీవ శిల్పాల సృష్టికర్తగా శిల్పి రాజ్‌కుమార్ వుడయార్‌కు ఎవరూ సాటిరారని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ప్రశంసించారు. మధుసూదనాచారి ఆయన స్వగ్రామం వరంగల్ జిల్లా పరకాల మండలం నర్సక్కపల్లి గ్రామంలో గుడి నిర్మించి తల్లిదండ్రులు వెంకటలక్ష్మి, వెంకటనర్సయ్యల కాంస్య విగ్రహాలను నెలకొల్పనున్నారు. ఆ విగ్రహాలను రూపొందించే బాధ్యతను కొత్తపేటకు చెందిన ప్రముఖ శిల్పి డి.రాజ్‌కుమార్‌వుడయార్‌కు అప్పగించారు. విగ్రహాల నమూనాలు పరిశీలించేందుకు ఆదివారం రాత్రి ఆయన వుడయార్ శిల్పశాలకు వచ్చారు. తల్లిదండ్రుల నమూనా విగ్రహాలను, ఇప్పటికే తయారైన తండ్రి వెంకటనర్సయ్య కాంస్య విగ్రహాన్ని పరిశీలించి, మురిసిపోయారు. వారు సుమారు 20 ఏళ్ళ క్రితం చనిపోయినా ఇప్పుడు ఈ విగ్రహాల రూపంలో వారు తన ముందున్నట్లే అనుభూతి కలుగుతోందన్నారు. వుడయార్‌ను ఆనందంతో అలింగనం చేసుకుని అభినందించారు. తాను చూసినంత మేర రాజ్‌కుమార్ వుడయార్, ఆయన తండ్రి దివంగత శ్రీనాథరత్నశిల్పి వుడయార్ మహాశిల్పులని విలేకరులతో అన్నారు. వారి చేతిలో తయారై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నెలకొన్న విగ్రహాలు సజీవ శిల్పాలుగా కనిపిస్తాయన్నారు. రాజ్‌కుమార్ ప్రతిభను చూసే తాను ఇక్కడి వరకూ వచ్చానన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

కాకినాడ సిటీ :

కార్పొరేషన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్తికేయ మిశ్రా పరిశీలించారు.

రమణయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గొడారిగుంట మున్సిపల్ ఉన్నత పాఠశాల, శాంతినగర్ ఉన్నత పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. పోలింగ్ బూత్, పోలీస్ సిబ్బందికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కమిషనర్‌కు సూచించారు. పోలింగ్‌కు వచ్చే ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట కార్పొరేషన్ కమిషనర్ అలీంబాషా, ఆర్డీఓ ఎల్.రఘుబాబు, అర్బన్ తహసీల్దార్ జి.బాలసుబ్రహ్మణ్యం ఉన్నారు.

జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

మండలస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కాకినాడ సిటీ :

అన్ని శాఖల అధికారులూ సమన్వయంతో పనిచేసి పథకాల్లో ప్రగతిని సాధించి జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా కోరారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ నుంచి మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలపై సమీక్షించారు. ఓడీఎఫ్ అభివృద్ధి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున, జేసీ–2 జె.రాధాకృష్ణమూర్తి, జెడ్పీ సీఈవో కె.పద్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తెలుగు వెలుగుకు ఇలా చేద్దాం..



తెలుగురక్షణ వేదిక జాతీయ అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ చేతుల మీదుగా సత్కారం అందుకుంటున్న విస్సు మాస్టారు

రామచంద్రపురం రూరల్ : వృత్తిపరంగా ఆంగ్ల ఉపాధ్యాయుడు అయినప్పటికీ ప్రవృత్తి పరంగా తెలుగు సాహిత్యవేత్త.. రామచంద్రపురం మండలం నరసాపురపుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అరవ విస్సు. విస్సు మాస్టారుగా పేరు పొందిన ఈయన రచించిన 150కి పైగా కథలు, 60కి పైగా కవితలు వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. మాస్టారి కవితలు, మాస్టారి కథలు పేరుతో ఈయన రచించిన రచనలు ఉపాధ్యాయ వృత్తి విశిష్టతను ఎలుగెత్తి చాటాయి. దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి మొదలుకొని 150 మందికి పైగా ప్రముఖులకు ఈయన సన్మాన పత్రాలను రచించారు. 300కి పైగా సభలలో తన వాఖ్యానంతో సభికులను అలరించారు. కృష్ణా పుష్కరాల సందర్భంగా తెలుగు రక్షణ వేదిక జాతీయ అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ చేతుల మీదుగా సన్మానం, శ్రీశ్రీ కళావేదిక ద్వారా సాహితీ రత్న బిరుదు, ప్రముఖ సినీ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్‌తో 'పద ప్రయోగం, టైమింగ్, భాషపై పట్టు అద్భుతంగా ఉం'దన్న ప్రశంసలను పొందారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు భాషను బతికించుకోవడానికి ఏం చేయాలనేది ఆయన మాటల్లో..

తెలుగు సాహిత్యంపై విద్యార్థులకు మక్కువ కలగాలంటే..


తెలుగు భాషను బోధించేటప్పుడు ఆసక్తి కలిగేలా బోధించడంతో పాటు సందర్భాన్ని బట్టి మినీ కవితలను, పిట్ట కథల వంటివి చెబితే విద్యార్థులలో తెలుగు సాహిత్యంపై మక్కువ ఏర్పడుతుంది. గత కాలంలో తాతయ్యలు, అమ్మమ్మ, నానమ్మలు తాము చదువుకోనప్పటికీ తెలుగు భాషలో వారికి గల అభిలాషతో ఇతరుల ద్వారా విని వాటిని వారి మనుమలు, మనుమరాండ్రకు చెబుతూ తెలుగు సంస్కృతిని ఆస్తిగా తదుపరి తరాలకు అందించేవారు. ఆ వారసత్వాన్ని నేటి తల్లిదండ్రులు కూడా అలవర్చుకోవాలి.

తెలుగును విరివిగా వినియోగించాలి..

నేటి శాస్త్ర, సాంకేతిక రంగాలలో వచ్చిన మార్పులు తెలుగు భాషకు దోహదపడుతున్నాయి. ఒక విషయానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని అంతర్జాలం ద్వారా తెలుసుకునే అవకాశం ఉంది. అయితే దీనిని సరిగా వినియోగించకపోతే చెడు ఫలితాలు కలిగే అవకాశం కూడా ఉంది. తెలుగును ఎప్పటికీ సజీవంగా ఉంచాలంటే తల్లిదండ్రులు, పిల్లలు తెలుగు భాషను విరివిగా ఉపయోగించాలి. తెలుగు వారు ఎక్కడ కనిపించినా తెలుగులోనే మాట్లాడుకోవాలి.

గురువులపైనా గురుతర బాధ్యత

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాహిత్యంలో వచ్చే మార్పులను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఆయా అంశాలపై విద్యార్థులకు పాఠం ద్వారా బోధిస్తూ వారు తెలుగులో రచనలు చేసే స్థాయికి ఎదిగేలా కృషి చేయాలి.



అమ్మభాషే అంతరంగానికి తల్లివేరు

చెట్టు బలంగా ఎదిగి, పుష్పించి, ఫలించాలంటే తల్లి వేరే మూలం. ఓ జాతి లేదా మనిషి సమగ్రంగా వికసించాలంటే తల్లి భాషే మూలం. ఓ మనిషి అనేక భాషల్ని నేర్చుకుని అలవోకగా మాట్లాడవచ్చు. ఆ భాషల్లో ప్రతిభావంతంగా రచనలూ చేయవచ్చు. అయితే.. మాలలో ఎన్నిజాతుల సుమాలున్నా.. వాటన్నింటికీ ఆధారంగా ఓ దారం ఉన్నట్టే.. ఆ మనిషి ఆలోచనల అంతస్సారంగా మాతృభాషే ఉంటుంది. ఓ శిశువు వ్యక్తిగా ఎదిగాక.. సొంత ప్రయత్నంతో శారీరకంగా, మానసికంగా ఎన్నో విలక్షణతలను సంతరించుకోవచ్చు. వాటి ద్వారా ఘనతనో, గుర్తింపునో పొందనూ వచ్చు. అయితే.. రక్తంలో, మాంసంలో, ఎముకల్లో, ముఖకవళికల్లో చెక్కుచెదరని తల్లిదండ్రుల జన్యు అంశల్లాగే.. తల్లిభాష అంతరంగంతో అవినాభావంగా ఉండి తీరుతుంది. ప్రపంచంలో వేలభాషలున్నాయి. ప్రతి భాషా ఓ మానవ సమూహానికి తల్లిభాషే. ఆ జాతి బిడ్డల తొలి పలుకుకు బీజమే. ఆరు ఖండాల్లోని మానవ సమూహాలూ.. సరుకులనూ, సంస్కృతినే కాదు.. భాషలనూ ఇచ్చిపుచ్చుకున్నాయన్నది చరిత్ర చాటే సత్యం. అలాంటి ఆదానప్రదానాలతో ప్రతి భాషా పరిపుష్టం కావడం కోరుకోదగిందే. అయితే.. దురదృష్టవశాత్తు..బలవంతుని ముందు తలదించుకునే దుర్బలుల్లా.. ప్రపంచీకరణ ప్రభావంతో వందలాది భాషలు ఉనికి నుంచి నిష్క్రమిస్తున్నాయన్నది ఓ చేదు నిజం. ఆ స్థాయి ముప్పు లేదు గానీ.. ప్రపంచీకరణ నీడ మన తల్లి భాష తెలుగునూ గిడసబార్చే స్థాయిలో ఉందన్నది యథార్థం. నేడు తెలుగు భాషా దినోత్సవం. ఆ సందర్భంగా మన మాతృభాష స్థితిగతులను వివరించే కథనాలివి..

తెలుగు తీపిని చవి చూద్దాం..

తల్లిని అమ్మా అందాం..

ముఖ్యమంత్రి మాట నీటిమూటేనా!

- నెరవేరని పుష్కర సమయపు హామీ
- అంపశయ్యపై బొమ్మూరు సాహిత్య పీఠం



ఎస్‌కేవీటీ కళాశాలలో ఇదీ వరస.. (అంతరచిత్రం) శతాధిక వసంతాల ప్రభుత్వ అటానమస్ కళాశాలలోని బోర్డు

రాజమహేంద్రవరం కల్చరల్ : 'తెలుగదేలయన్న.. దేశభాషలందు తెలుగు లెస్స' 16వ శతాబ్దానికి చెందిన శ్రీకృష్ణదేవరాయలు ఏనాడో తెలుగుభాష ఔన్నత్యాన్ని ప్రకటించాడు. ప్రస్తుత పాలకులు మాత్రం దేశభాషలందు తెలుగు 'లెస్' అని నిర్ద్వంద్వంగా చెబుతున్నారు. ప్రాథమిక స్థాయి నుంచి తెలుగుభాషను దూరం చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. మంగళవారం తెలుగుభాషాదినోత్సవం. వ్యావహారిక భాషోద్యమానికి ఎనలేని సేవలందించిన గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగుభాషాదినోత్సవంగా పాటిస్తున్నారు.

గత పుష్కరాల సమయంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి రాజమహేంద్రవరాన్ని ప్రధాన కేంద్రం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ నిజం కావడానికి మరో పుష్కరం వరకు ఎదురుచూడవలసి రావచ్చును. ఎనిమిది జిల్లాల మహిళలకు సంస్కృతాంధ్రాలు నేర్పుతున్న ఏకైక ఓరియంటల్ కళాశాల గోదావరి గట్టున ఉన్న ఆంధ్ర యువతీ సంస్కృత కళాశాలకు ఎయిడెడ్ హోదా కల్పించమని ఎందరు విజ్ఞాపనలు పంపినా అవి బుట్టదాఖలు అవుతున్నాయి. బొమ్మూరులోని తెలుగు సాహిత్యపీఠం అంపశయ్యమీద ఉంది. తెలుగుభాషావికాసానికి నిరంతరం కృషి చేస్తున్న కళాగౌతమి, నన్నయ వాఙ్మయ వేదిక, సాహితీగౌతమి, సాహిత్య గౌతమి వంటి సంస్థలకు వేదిక కరువయింది.

విద్యాసంస్థలలోనూ తెలుగంటే అలుసే

శతాబ్దాలుగా మనుగడ సాగిస్తున్న కందుకూరి వీరేశలింగం ఆస్తిక కళాశాల, రాజ్యలక్ష్మి మహిళా కళాశాల, ప్రభుత్వ అటానమస్ కళాశాలలలో తెలుగు విభాగాలకు ఇంగ్లిష్ బోర్డులు వేలాడుతున్నాయి. ఆయా విభాగాలలో ఎందరో సాహితీవేత్తలు ఉన్నారు. కానీ తెలుగు విభాగాలకు మాత్రం ఇంగ్లిష్ పేర్లు తొలగించి, తెలుగులో పేర్లు రాయిస్తే ఉపకారం చేసినవారవుతారు.

భాషా వికాస కర్షకులు..

అయితే, భాషావికాసానికి లబ్ధప్రతిష్టులయిన పండిత ప్రకాండులతో పాటు సామాన్యులు కూడా తమ వంతు కృషి చేస్తున్నారు. వేరువేరు వృత్తులలో ఉన్నవారు సైతం సాహిత్యాన్ని ప్రేమించి, ఆరాధిస్తున్న వారు ఉన్నారు. భాషాసాహిత్యాల వికాసానికి వీరి కృషిని విస్మరించలేం. వారిపై ఓ విహంగవీక్షణం :

భాస్కరం, పాయెట్రీ స్టాల్



మామిడి భాస్కరరావు సీతంపేట రోడ్డుపై బాబయ్య టీస్టాల్ నడుపుతున్నారు. రంగూన్‌లో జన్మించిన భాస్కరరావు 1964లో నగరానికి వచ్చి, టీస్టాల్ నడుపుతున్నారు. అయిదో తరగతి వరకు చదువుకున్నారు. కవితలు రాసి, స్టాల్‌కు వచ్చిన వారికి వినిపించడం, జెరాక్సు ప్రతులను అందచేయడం ఆయనకో సరదా. ముఖ్యంగా పర్వదినాల్లో, ఆయా పండుగలకు సంబంధించిన కవితలను తప్పనిసరిగా రాసి, శ్రోతలకు వినిపిస్తూంటారు, అందచేస్తూ ఉంటారు.

మహమ్మద్ ఖాదర్‌ఖాన్



పోస్టల్‌శాఖలో ఉద్యోగం చేసి పదవీవిరమణ చేసిన మమ్మద్ ఖాదర్‌ఖాన్ మాతృభాష ఉర్దూ. 'మా తెలుగు తీయనిది- మా నుండి ఎవరూ తీయనిది' అన్న కవితతో పాటు వేలాది కవితలను రచించారు, రచిస్తున్నారు. శ్రీశ్రీ, ఆత్రేయ, ముళ్ళపూడి వెంకటరమణ ఆయన అభిమానకవులు

ఓలేటి రామావతారం



ఆదాయపు పన్నుశాఖలో పనిచేస్తున్న ఓలేటి రామావతారం భాషాభిమాని, సాహిత్యపిపాసి. తెలుగు భాషాభిమానులను ఒక గూటిలోకి చేర్చడానికి శారద గ్రంథాలయం వాట్సప్‌ద్వారా ఆయన ప్రతిరోజూ పోతనామాత్యుని ఆంధ్రభాగవతం పద్యాలు, వాటిలోని వివిధ అంశాలు పోస్ట్ చేస్తున్నారు.

నూజిళ్ళ శ్రీనివాస్



వృత్తిరీత్యా నూజిళ్ళ శ్రీనివాస్ ఇంగ్లిష్ భాషలో లెక్చరర్. ప్రవృత్తిరీత్యా తెలుగుభాషలో గేయకవి.ఇప్పటి వరకు వేలాది కవితలు రాశారు. 'ఆయ్..మేము గోదారోళ్ళమండీ..మా మడుసులు మిన్నండి..మా మనసులు ఎన్నండి..ఉప్పుకారం మాటేమోగాని..ఎటకారం మాకు ఎంతో రుసండీ' అని ఆయన రాసిన పాట పాపులర్ అయింది. తెలుగులో కవితారచన ఈ ఇంగ్లీష్ లెక్చరర్‌కు నిత్యవ్యాసంగం.



సమావేశంలో మాట్లాడుతున్న పోతుకూచి. చిత్రంలో చింతలపాటి, డాక్టర్ రామారెడ్డి తదితరులు

దిగజారుతున్న భాషా ప్రమాణాలు

'సాహిత్య గౌతమి' వ్యవస్థాపకుడు పోతుకూచి ఆవేదన

రాజమహేంద్రవరం కల్చరల్ : అన్ని వ్యవస్థలలో మాదిరగా పత్రికలలో భాషాప్రమాణాలు దిగజారిపోతున్నాయని సీనియర్ న్యాయవాది సాహిత్యగౌతమి వ్యవస్థాపకుడు పోతుకూచి సూర్యనారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. తొలిసారిగా, నగరంలోని వివిధ సాహితీసంస్థల ఆధ్వర్యంలో సోమవారం కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా డీఎడ్ కళాశాలలో 'తెలుగు భాష–మాధ్యమాల పాత్ర' అనే అంశంపై జరిగిన సదస్సుకు పోతుకూచి అధ్యక్షత వహించారు. దినపత్రికలను లక్షలాదిమంది చదువుతున్నారంటే సరిపోదని, భావవ్యక్తీకరణకు అనువైన భాషను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. సాహితీగౌతమి సంస్థ వ్యవస్థాపకుడు పి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ భాషను బతికిస్తున్నది పత్రికలేనని, అయితే సామాన్యుని స్థాయికి వార్తలను తీసుకువెళ్ళవలసిన బాధ్యత వాటిపైనే ఉందని అన్నారు.

'వ్రాత, రాత' వేరువేరు..

నన్నయ వాఙ్మయ వేదిక వ్యవస్థాపకుడు చింతలపాటి శర్మ మాట్లాడుతూ సంస్కృతాంధ్ర భాషలలో ప్రతి పదానికి, అక్షరానికి హేతుబద్ధత ఉన్నదని, పదాలను మార్చడానికి పత్రికలకు హక్కులేదని అన్నారు. 'వ్రాయడమంటే కాగితంపై లిఖించడం, రాయడమంటే అమృతాంజనం రాయడమని వివరించారు. సీనియర్ పాత్రికేయుడు వి.ఎస్.ఎస్.కృష్ణకుమార్ మాట్లాడుతూ విషయం తెలిస్తే చాలంటూ భాషను విపరీతధోరణులలో ఉపయోగించరాదన్నారు. నేడు తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తున్న ప్రభుత్వం, రేపు ఇంగ్లిష్ పత్రికలే ఉండాలన్న జీవో తీసుకురావచ్చన్నారు. నిత్యవిద్యార్థి డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడుతూ వ్యావహారికంతో పాటు నడవక తప్పదని, అలాగని దైవస్తోత్రాలను వ్యావహారికభాషలో చదవలేం కదా అన్నారు. భారతీయ సాహిత్యపరిషత్ ప్రతినిధి దీక్షితుల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రాంథిక భాష, వ్యావహారిక భాష, పత్రికల భాష అని మూడు తరగతులు ఉన్నాయని, మూడింటి మధ్య సమన్వయం సాధించాలని సూచించారు. ఈప్రయత్నానికి రాజమహేంద్రవరమే నాంది పలకాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఉమాదేవి భాషాపటిమను పెంచుకోవడానికి విద్యావ్యవస్థలో రావలసిన మార్పులను సూచించారు. తెలుగు సారస్వత పరిషత్ వ్యవస్థాపకుడు డాక్టర్ పి.వి.బి.సంజీవరావు సభాసంచాలకునిగా వ్యవహరించారు. కళాగౌతమి తరపున డాక్టర్ అద్దేపల్లి సుగుణ హాజరయ్యారు.

10 శతకాలు..100 నిమిషాలు..1000 పద్యాలు



శతక సహస్ర సౌరభంలో పాల్గొన్న విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, తెలుగు అధ్యాపకులు

- ఎస్‌కేబీఆర్ డిగ్రీ విద్యార్థుల అపురూప విన్యాసం
- రెండు రికార్డు పుస్తకాల్లో నమోదు

అమలాపురం రూరల్ : తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాల ఓ అరుదైన ఘట్టానికి తెర తీసింది. సోమవారం శతక సహస్ర సౌరభం పేరిట కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులు.. వేమన, సుమతి, తెలుగు బాల , కుమార, శ్రీకృష్ణ, హరిజన పిల్లి, మిత్రార్థ, బాపూజీ, విశ్వయోగ శతకాల్లోని వెయ్యి పద్యాలను వంద నిమిషాల వ్యవధిలో పుస్తకం చూడకుండా ఏకబిగిన పఠనం చేసి ఔరా అనిపించారు. ఈ అపురూప విన్యాసాన్ని వీక్షించిన రికార్డులు, అవార్డు సాధకుల సంక్షేమ సంఘం అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శ్యామ్ జాదూగర్, భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ ఎడిటర్ ఎ.అన్నపూర్ణ, ఆంధ్రా బుక్ ఆఫ్ రికార్డ్స్ జ్యూరీ మెంబర్ సీహెచ్ తేజస్వి తమ బుక్స్‌లో కళాశాల పేరు నమోదైన విషయాన్ని ప్రకటించారు. అందుకు సంబంధించిన పత్రాలను కళాశాల పాలకవర్గం కార్యదర్శి జేవీజీఆర్ భానో, ప్రిన్స్‌పాల్ వక్కలంక కృష్ణమోహన్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరికి అందజేశారు. డాక్టర్ కొల్లూరి మాట్లాడుతూ ఈ పది శతకాల్లో భక్తి, దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం, ప్రపంచ శాంతి, మానవతా విలువల వంటి అంశాలున్నాయన్నారు. అనంతరం అందరూ తెలుగు భాషా ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు తెలుగు తల్లి, ఆదికవి నన్నయ, తొలి తెలుగు కవయిత్రి తాళ్లపాక తిమ్మక్క వేషధారణల్లో అలరించారు. వేదికను తెలుగుదనం ఉట్టిపడేలా రంగవల్లులు, మామిడి తోరణాలతో అలంకరించారు. డాక్టర్ కొల్లూరి, తెలుగు అధ్యాపకులు పెమ్మరాజు గోపాల్, కేటీ పద్మజ, బి.కృష్ణమూర్తి, వై.అంజలిలను కళాశాల కార్యదర్శి భానో సత్కరించారు. పద్యాలు పఠించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

అక్షరాన్ని అవనికి దించిన 'గిడుగు'



గిడుగు రామ్మూర్తి

బిక్కవోలు (అనపర్తి) : అక్షరం ఆకాశంలో విహరిస్తున్నపుడు, కావ్యాలు సామాన్యుల నోటికి అందనంత దూరంలో ఉన్నప్పుడు, వచనాలు వినడానికి కూడా అవకాశం లేనప్పుడు.. ఓ అక్షర సైనికుడు ఉదయించాడు. సామాన్యుడి కోసం రచన అన్న సూత్రాన్ని ప్రవేశపెట్టాడు. తెలుగుజాతి గొప్పదనాన్ని ఖండాతరాలకు చాటి చెప్పిన ఆ సైనికుడే గిడుగు రామ్మూర్తి పంతులు. ఆయన జయంతి రోజైన నేడు తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకొంటున్నాం. ఆ సందర్భంగా తెలుగు వికాసానికి కొందరు చేస్తున్న సూచనలు ఇలా ఉన్నాయి.



తెలుగులో చేవ్రాలు నామోషీ కారాదు..

వ్యవహారిక భాష అమలు పూర్తిస్థాయిలో జరగాలి. తెలుగులో సంతకాలు చేయడం చిన్నతనంగా భావించ కూడదు.

– జె.వి.రామారావు, తెలుగుభాష అభిమాన సంఘం అధ్యక్షుడు, అనపర్తి



చైతన్యపరిచేది వ్యావహారిక భాషే

ప్రజల్ని చైతన్య పరచాలన్నా, సంస్కారవంతమైన సమాజం ఏర్పడాలన్నా వ్యవహారిక భాష చాలా అవసరం. ఇంకా కొన్ని చోట్ల వ్యవహారిక భాష పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు.

– పడాల వెంకటరెడ్డి, కవి, పందలపాక

ఇంగ్లిష్ ధాటికి తెలుగు ఉక్కిరిబిక్కిరి ➡ మాతృభాషపై ప్రపంచీకరణ ప్రభావం ➡ తెలుగు వికాసం పట్టని ప్రభుత్వం ➡ జనచేతనతోనే మన తెలుగుకు మంచిరోజులు

కపిలేశ్వరపురం(మండపేట) :

'చేయెత్తి జైకొట్టు తెలుగోడా.. గతమెంతో ఘనకీర్తి కలవోడా..' అంటూ ఓ కవి తెలుగువాడి గొప్పతనాన్ని కీర్తించారు. ప్రస్తుతం పరిస్థితి మారింది. అమ్మను 'మామ్', నాన్నను 'డాడ్' అని పిలిచే రోజులివి. అమ్మతనాన్ని మాతృభాషలో 'అమ్మ' అనే పిలుపులోనే తెలుగుభాష గొప్పదనాన్ని చూడగలం. 'మామ్'అనే పిలుపు కేవలం ఆకర్షణకు మాత్రమే సరి. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాష గొప్పతనం, ప్రపంచీకరణ పరిస్థితుల్లో ఔన్నత్యాన్ని కోల్పోతున్న వైనంపై ఈ కథనం..

విద్యా సంస్థల్లోనే తగ్గుతున్న ప్రాధాన్యం

ప్రపంచాన్ని శాసిస్తున్న ఇంగ్లిషు ధాటికి ఉక్కిరిబిక్కిరవుతున్న తెలుగు భాషకు కొత్త ఉత్తేజాన్నివ్వాల్సిన విద్యా సంస్థల్లోనే తెలుగు ప్రాధాన్యాన్ని తగ్గిస్తుండటం విచారకరం. వెయ్యి సంవత్సరాలకు పైబడి చరిత్రగల తెలుగు భాషను మాట్లాడటం విద్యార్థుల చేతకానితనంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో పరిగణిస్తున్నారు.నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, మాతృభాషలో విద్యా బోధన లేకపోవడమూ విద్యార్థులను ఒత్తిడికి లోను చేస్తోంది.

సాహితీఝరి.. తూర్పు గోదావరి..

భాషకు మూలస్తంభాలు కవితలు, కథానికలు, పద్యం, గద్యం, గేయం రచనలు. పలు సామాజిక అంశాలపై తమదైన శైలిలో స్పందిస్తూ జిల్లాకు చెందిన



కందుకూరి వీరేశలింగం, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, దేవులపల్లి కృష్ణశాస్త్రి, అద్దేపల్లి రామ్మోహనరావు, ఆవంత్స సోమసుందర్ వంటి దిగ్గజాలు తమ రచనలతో తెలుగుభాష ఔన్నత్యాన్ని చాటారు. కొత్తతరంలోనూ పలువురు వివిధ ప్రక్రియల్లో ప్రతిభావ్యుత్పన్నతలను చాటుతూ తెలుగుసాహితీ స్రవంతిని తూర్పు పాయలుగా సుసంపన్నం చేస్తున్నారు.

ప్రమాదకరంగా రాష్ట్ర ప్రభుత్వ ధోరణి

సీఎం చంద్రబాబు ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలలన్నింటిలోనూ తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా రద్దు చేస్తూ జీఓ ఎంఎస్ నం. 14ను జారీ చేసింది. మాతృభాషా రక్షణ కోసం గతంలో తీసుకువచ్చిన జీఓ : 86కు పూర్తి విరుద్ధంగా ఈ జీఓ ఉందని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనలు సైతం చేశాయి. ప్రభుత్వ ధోరణి ప్రమాదకరంగా ఉందని ప్రజాసంఘాలు సైతం నెత్తీనోరూ బాదుకున్నాయి.

పెరిగిన వస్తు వినియోగమూ ఓ కారణం

తెలుగుభాష వినియోగం ప్రమాదంలో పడటానికి పెరిగిన వస్తు వినియోగమూ ఓ కారణంగా చెప్పొచ్చు. మానవ జీవితంలోకి ప్రవేశించిన సెల్‌ఫోన్ వినియోగదారునికి నేర్పిన మాటలు అన్నీ ఇన్నీ కాదు. జీవితకాలంలో బడిలో కాలుపెట్టని సెల్‌ఫోన్ వినియోగదారుడు కూడా అనివార్య పరిస్థితుల్లో మొబైల్, సెల్, ఫోన్, బ్యాటరీ, స్క్రీన్, రిపేర్, సౌండ్, ఇయర్ ఫోన్స్, మిస్‌డ్‌కాల్, మెసేజ్, రీచార్జ్, ఆఫర్ లాంటి అనేక ఇంగ్లిషు మాటలను అవలీలగా మాట్లాడేస్తున్నాడు. దేశంలోకి దిగుమతులు తగ్గించి ఎగుమతులను ప్రోత్సహించే మార్కెట్ ఎత్తుగడలు వేస్తున్న చైనాలో వారి సొంత భాష 'చైనీస్'ను చెక్కు చెదరకుండా కాపాడుకుంటున్నారని మనం గమనించాలి.

విదేశీ భాషపై మోజు తగ్గించుకోవాల్సిందే..

గతానికి భిన్నంగా నేటి జనం నడుచుకుంటున్నారన్నది వాస్తవం. అయితే అది తిరోగమనమా, పురోగమనమా అన్న సందేహం కలుగుతుంది. 'ఆముక్తమాల్యద'లో శ్రీకృష్ణ దేవరాయలు 'దేశభాషలందు తెలుగు లెస్స' అన్నారు.

నన్నయ మొదలు నేటి ఆధునిక కవుల వరకూ తెలుగు భాషను కొనియాడారు. అంతెందుకు విదేశీయుడైన సీపీ బ్రౌన్ సహితం తెలుగు భాష పట్ల మక్కువ పెంచుకుని భాష సంరక్షణకు విశేష కృషి చేశారు. ఇంగ్లిషు మీడియంలో చదివితేనే ఉద్యోగావకాశాలున్నాయన్న వాదన కూడా తప్పు అని తేలింది. ఇటీవల ఐఏఎస్‌లో మూడో స్థానాన్ని సాధించిన రోణంకి గోపాలకృష్ణ తెలుగుమీడియంలో చదివిన వాడే అన్న విషయాన్ని మరువరాదు. మాతృ భాషలో వెనుకబడుతున్న విద్యార్థులు మొత్తం విద్యలో వెనుకబడుతున్నారని ఇటీవల పరిశోధనలో తేలిన అంశం. అందుకే.. ఇకపై జన్మనిచ్చిన మాతృమూర్తిని ఆప్యాయంగా 'అమ్మా' అందాం. ఆకలేస్తే 'అన్నం' పెట్టమందాం. మాధుర్యం ఒలికే మాతృభాషను పరిరక్షిస్తున్న వారికి కృతజ్ఞత చెబుదాం. మనమంతా మాతృభాష ప్రాణవాయువు వంటిదన్న నిజాన్ని గుర్తించినప్పుడే మన తెలుగు.. నిత్యం వసంతంలా వికసిస్తుంది.

ఒకప్పటి తిట్లు నేటి సినిమా పేర్లు



'పోకిరి, జులాయి, ఇడియట్, రోగ్' లాంటి ఒకప్పటి తిట్లును నేడు సినిమాలకు పేర్లుగా పెడుతున్నారు. సినిమాల్లోని హీరోను అనుకరించే తత్వం వల్ల విద్యార్థులు, యువత పక్కదారి పడుతున్నారు. కళా ప్రదర్శనల్లో పద వినియోగం ప్రమాదకరం కాకూడదు.

-షిరిడిసాయి, తెలుగు ఉపాధ్యాయులు, మాచర హైస్కూల్

తెలుగు పాటలను ఖూనీ చేస్తున్నారు



చక్కటి తెలుగు జానపద గీతాలు మానవ జీవన విధానాన్ని కళ్ళ ముందు ఆవిష్కరిస్తాయి. కానీ నేటి తెలుగు సినీపాటల్లో ఇంగ్లిషు పదాలు చొరబడుతున్నాయి. కుప్పిగంతులకు కోట్లు కుమ్మరిస్తున్న కాలం కావడంతో యువత పెడధోరణి పడుతుంది.

-సురేష్, ప్రజానాట్యమండలి గాయకుడు, రాజమహేంద్రవరం